# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 17, 2026 | సంపుటి - 20 | సంచిక 186 | వెల - 4రూ | పేజీలు - 12

Circulated by Vijayawada, AlluriSeetharamaraju, Vizianagaram,Parvathipuram, Srikakulam, Kakinada,East Godavari,Konaseema, West Godavari, Krishna,Guntur, Bapatla,NTR,Anantapuram, Satyasai Kurnool,Nandyala, Chittoor,Tirupati,Annamayya, Telangana State


## మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. 2లో





2

## అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం

### స్టీల్ డయాగ్రిడ్ పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ

అమరావతి : రైతులకు ఇచ్చిన మాట ప్రకారమే రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం చోటు చేసుకుంది. టవర్ -1కు మొదటి స్టీల్ డయాగ్రిడ్‌ను అమర్చే పనులను మంత్రి నారాయణ ప్రారంభించారు.



2

## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

- గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- అర గంట ముందుగానే లోపలికి అనుమతి
- క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

అమరావతి : ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు

## తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం



### అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్

అమరావతి : తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని



## పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

### స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం

- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

అమరావతి : అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

## ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన



ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం.

- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని ఏదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

హైదరాబాద్ : 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరా బాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నామని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయిం చామని గవర్నర్ తెలిపారు. 2లో



## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు

హైదరాబాద్ : శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు.

## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

### గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి



హైదరాబాద్ : ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. 2లో

## సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే



- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్‌పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని 2లో

## కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

- కరోనా కష్టాలపై రాసిన అనిమేషకు గాను అవార్డు ప్రకటన
- సిధారెడ్డికి అవార్డుపై సాహితీవేత్తలు, కెసిఆర్, కెటిఆర్ హర్షం



2లో

హైదరాబాద్ : తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 2025 లభించింది. ఆయన కవితా సంపుటి 'అనిమేష' లో కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా, మంజీరా రచయితల సంఘం ద్వారా

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదరుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు.బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్లు యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శు భాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం

అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిలో జీఏడీ, హెచ్ఓడీలకు మొత్తం 5 టవర్లు డయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నామని తెలిపారు. జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. మొత్తం 53 లక్షల చదరపు అడుగు బిల్ట్ ఏరియాతో ఈ ఐదు టవర్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా ఈ టవర్ల నిర్మాణం ఎ÷–లాన్ చేశామన్నారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకే చోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు. 2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లతోపాటు ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు సైతం ప్రారంభమయ్యాయన్నారు. రాజధాని అమరావతిలో డయాగ్రిడ్ విధానంలో ఐదు ఐకానిక్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

# దీక్షలో ఉన్న విద్యార్థులకు స్కూలులోకి అనుమతి నిరాకరణ

**మెట్‌పల్లిలో స్కూల్ వద్ద హనుమాన్ దీక్షాపరుల ఆందోళన**

జగిత్యాల : జిల్లాలోని మెట్ పల్లి పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ఉన్న నిఖిల్ భారత్ స్కూల్ వద్ద హనుమాన్ దీక్షలో ఉన్న విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించకపోవడంతో వివాదం చెలరేగింది. అందిన సమాచారం మేరకు.. హనుమాన్ మాలలో ఉన్న ఐదుగురు విద్యార్థులు దీక్షా వస్త్రాలు ధరించి పాఠశాలకు వచ్చారు. అయితే స్కూల్ యాజమాన్యం నియమ నిబంధనలను కారణంగా చూపిస్తూ వారికి పాఠశాలలోకి ప్రవేశం ఇవ్వలేదు. దీక్షా వస్త్రాలు ధరించి రావడం పాఠశాల నిబంధనలకు విరుద్ధమని యాజమాన్యం పేర్కొన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులను అడ్డుకోవడంపై హనుమాన్ దీక్షలో ఉన్న భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం చర్యలను నిరసిస్తూ స్కూల్ ముందు హనుమాన్ స్వాములు ధర్నాకు దిగారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైఠాయించారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్–2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం


ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

తెలుగు సాహిత్యానికి కొత్త ఊపునిచ్చి, తెలంగాణ ఉద్యమానికి తన కవిత్వం ద్వారా గొప్ప సహకారానిచ్చిన ఆయన తెలంగాణ సాహిత్యానికి గర్వకారణం. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్‌గా పనిచేశారు. తన కలం ద్వారా తెలంగాణ సంస్కృతి, ఆత్మ, జీవన విధానాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణ సాహిత్యానికి అగ్రగామిగా నిలిచారు. ఆయన రచనలు కేవలం కవిత్వం మాత్రమే కాక, తెలంగాణ జీవితం, ప్రజల సమస్యలు, ఉద్యమం వంటి అంశాలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. మెదక్ జిల్లా కేంద్రంగా 'మంజీరా రచయితల సంఘం' స్థాపించి, ఎందరో వర్ధమాన కవులను, రచయితలను ప్రోత్సహించారు. సాహిత్యానికి ప్రాంతీయతను అద్దడంలో ఆయనది ప్రత్యేక శైలి. ఈ సంఘం ద్వారా తెలుగు సాహిత్యంలో నూతనవాణి, విభిన్న అభివ్యక్తులు, సామాజిక చైతన్యానికి వేదికైంది. ఈ సంఘం తెలుగు సాహిత్యానికి కొత్త వన్నె తెచ్చి, యువ రచయితలకు ప్రేరణనిస్తూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన సృజనాత్మక రచనల ద్వారా చాటుతూ తెలంగాణ ఉద్యమానికి గొప్ప ఊపునిచ్చింది. ఈ అవార్డు తెచ్చిపెట్టిన 'అనిమేష' కవితా సంపుటి కేవలం






అక్షరాల కూర్పు కాదు అది ఒక కాలానికి దర్పణం. ప్రపంచాన్ని వణికించిన కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులు, మానవ సంబంధాలు, వలస కూలీల కష్టాలు, ఒంటరితనాన్ని ఈ సంపుటిలో కళ్లకు కట్టారు. 'అనిమేష'లో కరోనా సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సామాజిక, ఆర్థిక, మానవ సంబంధ సమస్యలను నందిని సిధారెడ్డి హృద్యంగా చిత్రీకరించారు. మానవ సంబంధాల విచ్ఛిన్నత, సమాజంలో ఒంటరితనం, ఆందోళన, సామాజిక కలతలను ప్రతిబింబింపజేసే నందిని సిధారెడ్డి కవిత్వం పాఠకులకు ప్రేరణగా నిలుస్తోంది. 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' వంటి పాటల ద్వారా తెలంగాణ పల్లె జీవనాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు ప్రజలను ఉద్రూతలూగించడమే కాకుండా, స్వరాష్ట్ర ఆకాంక్షను బలోపేతం చేశాయి. తెలంగాణ స్వతంత్ర రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో నందిని సిధారెడ్డి పాటలు, కవిత్వం ద్వారా ప్రజలను ఆలోచింపజేశారు. ఆయన రచనలు రాష్ట్ర ఉద్యమానికి ఉత్సాహాన్ని నింపాయి. ప్రజల సమస్యలను కవిత్వం ద్వారా తెలియజేయడం, ఉద్యమ కవిగా ప్రజల అభిమానాన్ని పొందడం ఈ విధంగా తెలంగాణ ఉద్యమంలో నందిని సిధారెడ్డి కీలక పాత్ర పోషించారు. నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడం తెలంగాణ సాహిత్యానికి, సమాజానికి, సాంస్కృతికంగా గర్వకారణమని సాహితీ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆయన కృషి, తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్టమైన సేవలు గుర్తింపుగా నిలిచాయి. తెలంగాణ ఆత్మ, జీవితం, సంస్కృతిని ప్రపంచానికి చాటిన రచయితగా నందిని సిధారెడ్డి ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని సాహితీ లోకం తెలిపింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత, భాషా సాహిత్యాల వికాసం కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీకి తొలి చైర్మన్‌గా నందిని సిధారెడ్డి సేవలు అందించారు. ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అనేక పుస్తకాలను ఆయన వెలుగులోకి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా అందించే, అత్యున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు –2025 ' ఈసారి ప్రముఖ తెలంగాణ కవి, రచయిత, నందిని సిద్దారెడ్డి కి దక్కడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిద్దారెడ్డిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సందర్భంగా ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్చిన్నతలను కవిత్వం ద్వారా హృద్యంగా చిత్రీకరించిన, దీర్ఘ కవితా సంపుటి ' అనిమేష'కు ఈ అవార్డు రావడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా, తన సాహిత్యం ద్వారా తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిన తెలంగాణ గర్వించదగ్గ కవి, నందిని సిధారెడ్డి అని కొనియాడారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘం ఏర్పాటుచేసి, అన్ని వర్గాల ప్రజా సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేస్తూ తమ కలాన్ని, గళాన్ని విప్పారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాట, సాహిత్యం ద్వారా ప్రజలను ఆలోచింపజేస్తూ, ఉద్యమ కవిగా తెలంగాణ ప్రజల అభిమానాన్ని సిధారెడ్డి చూరగొన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణకే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరఫున , పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన ఆయన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తివంతమైన పాటలతో చాటుతూ, తెలంగాణ ఉద్యమానికి ఒక గొప్ప ఊపునిచ్చిన ప్రజా కవిగా ఆయనను అభివర్ణించారు. సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సిధారెడ్డి గెలుచుకోవడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఈ పురస్కారం దక్కడం సముచితమని అన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు. గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

**అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్**

**నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు నోటీసులు**

**ఏప్రిల్ 30వరకు గడువు**

**అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం**

**క్యూర్ పరిధిలో హౌసింగ్ పై**

**మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష**



హైదరాబాద్,మార్చి16 : హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అ÷-దదెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ÷-దదె ప్రాతిపదకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నందిని సిధారెడ్డికి సాహిత్య అకాడమీ అవార్డు

**తెలంగాణకు దక్కిన గౌరవమన్న బాలాచారి**

హైదరాబాద్,మార్చి16 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మొదటిసారిగా మంజీర రచయితల సంఘం తరపున తీర్మానం చేసిన నందిని సిధారెడ్డి గారికి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించడం తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి అభిప్రాయపడ్డారు. 'నాగేటి చాలల్ల నా తెలంగాణ' పాట ద్వారా తెలంగాణ గడప గడపను చైతన్య పరిచిన నందిని సిధారెడ్డి రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులుగా తెలంగాణ సాహిత్య వికాసానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని బాలాచారి గుర్తు చేశారు. ప్రపంచం మొత్తం కరోనా కోరల్లో విలవిలలాడుతూ చావుబతుకుల మధ్య తండ్లాడుతుంటే ఒక కవిగా వేదనతో రాసిన 'అనిమేష' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించడం తెలంగాణ సాహిత్యానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినట్టుగా నామోజు బాలాచారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో నందిని సిధారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## రేపు రాష్ట్రవ్యాప్తంగా 'ఫార్మర్ కిట్స్'

**పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**

**61,125 మంది రైతులకు లబ్ది**

**జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా కార్యక్రమం**

హైదరాబాద్,మార్చి16 : రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

## గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు

**నిల్వలను సక్రమంగా పంపిణీ చేయాలి**

**డీలర్లతో సమావేశంలో చంద్రబాబు ఆదేశం**

అమరావతి,మార్చి16 : గ్యాస్ బ్లాక్ మార్కెట్ తరలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. నిల్వలను సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు. ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరాపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమావేశానికి వివిధ గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం 17,209 టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని వెల్లడించారు. సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. డెలివరీ సమయంలో దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాపై ఆరా తీశారు. సరఫరాపై ప్రజల్లో గందరగోళం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయాన్ని సాధారణ పరిస్థితికి తీసుకురావాలని ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, నిల్వలు, బుకింగ్‌ను నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఆస్పత్రులు, బడులు, ఆలయాలకు ఇబ్బంది రాకుండా చూడాలని చెప్పారు. ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటల్ సంఘాలతో మాట్లాడాలని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటకకు మరిన్ని కేటాయింపులు జరపనున్నట్లు అధికారులు వెల్లడించారు. పైప్‌లైన్, ఇండక్షన్ స్టవ్స్ అందుబాటులోకి తెచ్చే అంశం పరిశీలించాలని సీఎం వారికి సూచించారు.

## బెంగాల్ షెడ్యూల్ విడుదల..కీలక అధికారుల బదిలీ

**డిజిపి, చీఫ్ సెక్రటరీల బదిలికి ఇసి ఆదేశాలు**

**ఇసి తీరుపై మండిపడ్డ మమతా బెనర్జీ**



న్యూఢిల్లీ,మార్చి16 : పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన గంటల వ్యవధిలోనే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన చర్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ సహా నలుగురు కీలక వ్యక్తులపై ఈసీ వేటు వేసింది. ఆయా పదవుల్లో కొత్తవారిని నియమించాలని ఆదేశిస్తూ బెంగాల్ ప్రభుత్వానికి లేఖ పంపింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను నియమించింది. మరోవైపు హోం శాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈ పదవిలో ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ని నియమించింది. ఇక, రాష్ట్ర డీజీపీ పీయూష్ పాండేను తొలగించి సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ నాథ్ గుప్తాకు ఆ బాధ్యతలు అప్పగించింది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌గా ఉన్న సుప్రతిమ్ సర్కార్‌ను తప్పించి.. అజయ్ కుమార్ నంద్‌ను నియమించింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత కోసం చేపట్టిన సమీక్ష అనంతరం వీరిని ఆ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు ఈసీ తమ లేఖలో వెల్లడించింది. తొలగించిన అధికారులను ఎన్నికలు పూర్తయ్యేంతవరకు పోలింగ్ సంబంధిత విధుల్లోకి తీసుకోవద్దని ఈసీ ఆదేశించింది. తమ నిర్ణయాలు తక్షణమే అమలు చేయాలని, దీనిపై ఈ మధ్యాహ్నం లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.అయితే, ఈసీ చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం వీధుల్లో ఆందోళన చేపడుతామని వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కాస్తా రాజకీయ దుమారం రేపుతోంది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న లెక్కింపు ఉండనుంది. ఇదిలాఉండగా ఓటర్ల జాబితా, సవరణల వంటి విషయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

## హార్మూజ్ రక్షణపై చైనా మెలిక

**సైనిక చర్య నిలిపివేస్తే కలసి వస్తాం**

**అమెరికాకు స్పష్టం చేసిన డ్రాగన్ దేశం**

వాషింగ్టన్,మార్చి16 : హోర్ముజ్ జలసంధిని రక్షించుకునేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకు రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపునకు చైనా స్పందించింది. హోర్ముజ్ రక్షణ కోసం ముందుకు వస్తామని, అయితే ముందుగా పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా షరతు పెట్టింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఓ ప్రకటన విడుదల చేశారు. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, స్థిరత్వం దెబ్బతింటున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అమెరికాకు ఆయన సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధ్యమవుతుందని అన్నారు. అందుకోసం అన్ని దేశాలు కలిసి ముందుకు రావాలని సూచించారు. మార్చి నెల చివర్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించాల్సి ఉంది. ప్రస్తుతం ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ట్రంప్ పర్యటన కీలకం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా పర్యటన గురించి ట్రంప్ తాజాగా మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధి రక్షణ విషయంలో చైనా సమాధానాన్ని బట్టి తన పర్యటన షెడ్యూల్ ప్రకారం ఉంటుందా.. వాయిదా పడుతుందా అనే విషయంలో నిర్ణయం తీసుకుంటానన్నారు.

## బెంగాల్, కేరళలో బిజెపి తొలి జాబితా విడుదల

**మమతపై పోటీకి సువేందును బరిలోకి దింపి బిజెపి**

కోల్‌కతా,మార్చి16 : పశ్చిమ బెంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపుర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపుర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు కూడా భాజపా 47మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్‌కు కూడా తొలి జాబితాలో చోటు దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై పోటీ చేసి ఓడిపోయిన నవ్య హరిదాస్‌ను భాజపా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది. కేరళలో మొత్తం 140 అసెంబ్లీ సీట్లకు ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనుండగా.. పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతల్లో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, 29న 142 సీట్లకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## సినీనటి ప్రత్యూష మృతి కేసులో కీలక పరిణామం

**నాంపల్లి కోర్టులో సిద్దార్థరెడ్డి లొంగుబాటు**

హైదరాబాద్,మార్చి16 : తెలుగు రాష్ట్రాల్లో ఒకప్పుడు సంచలనం సృష్టించిన సినీనటి ప్రత్యూష మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడిగా ఉన్న సిద్దార్థ్ రెడ్డి 24 ఏళ్ల తర్వాత మీడియా ముందుకు వచ్చాడు. సుప్రీంకోర్టు తుది తీర్పు మేరకు ఆయన హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. ఈ కేసు రెండు దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో కొనసాగుతోంది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తుది తీర్పుతో కేసులో మరో కీలక మలుపు తిరిగింది. నటి మరణ ఘటన తర్వాత సిద్దార్థ్ రెడ్డి అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. చాలాకాలంగా విదేశాల్లో ఉన్న ఆయన, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో భారత్‌కు వచ్చి కోర్టులో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని చెప్పడంతో, ఆ గడువు లోపే నాంపల్లి కోర్టుకు వచ్చి సమర్పణ చేశాడు. ఈ ఘటన 2002 ఫిబ్రవరి 23వ తేదీన జరిగింది. అప్పట్లో నటి ప్రత్యూష, సిద్దార్థ్ రెడ్డి ఇద్దరూ కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన తర్వాత ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రత్యూష ప్రాణాలు కోల్పోయింది. అయితే సిద్దార్థ్ రెడ్డి చికిత్స అనంతరం కోలుకున్నారు. ఈ సంఘటన ఆ సమయంలో తెలుగు సినీ పరిశ్రమలో పెద్ద సంచలనంగా మారింది. ప్రత్యూష మృతి తర్వాత ఆమె కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆమె తల్లి ఈ ఘటనపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, హత్య జరిగి ఉండొచ్చని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆమె తల్లి న్యాయపోరాటం ప్రారంభించారు. కేసును కోర్టులో కొనసాగిస్తూ నిజం బయటకు రావాలని పట్టుదలగా పోరాడారు. పోలీసుల దర్యాప్తు అనంతరం సిద్దార్థ్‌రెడ్డిపై ఆత్మహత్యకు ప్రేరేపించినట్లుగా అభియోగాలు నమోదయ్యాయి. కేసు ట్రయల్ కోర్టులో విచారణకు వచ్చింది. ట్రయల్ కోర్టు విచారణలో ఆయనను దోషిగా నిర్ధారిస్తూ ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సిద్దార్థ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును పరిశీలించిన తెలంగాణ హైకోర్టు శిక్షను కొంత తగ్గించింది. ఐదేళ్ల జైలు శిక్షను రెండు సంవత్సరాలకు తగ్గిస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సిద్దార్థ్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు చాలాకాలం పాటు సుప్రీంకోర్టులో విచారణలో కొనసాగింది. చివరకు సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. సిద్దార్థ్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. తుది తీర్పులో భాగంగా సుప్రీంకోర్టు సిద్దార్థ్‌రెడ్డికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు ఆయన హైదరాబాద్‌కు వచ్చి నాంపల్లి కోర్టులో లొంగిపోయారు. దాదాపు 24 ఏళ్ల తర్వాత ఈ కేసు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. నటి ప్రత్యూష మరణం అప్పట్లో తెలుగు సినీ పరిశ్రమను కుదిపేసిన ఘటనగా గుర్తింపు పొందింది. ఇప్పుడు సుప్రీంకోర్టు తుది తీర్పుతో ఈ కేసులో న్యాయపరమైన ప్రక్రియ కీలక దశకు చేరుకుంది.

## నెల్లూరు వైసిపి నేత కామిరెడ్డి అరెస్ట్

నెల్లూరు,మార్చి16 : నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, చిల్లకూరుకు చెందిన కీలక నేత కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యనారాయణ రెడ్డి ప్రయాణ సమాచారం అందుకున్న పోలీసులు, ఆయనను రేణిగుంట విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. కలవకూరు సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద గతంలో జరిగిన ఒక దాడి ఘటనకు సంబంధించి నమోదైన కేసులో ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. కనది పరివాహక ప్రాంతంలో జరిగిన ఘర్షణలు, భౌతిక దాడులకు సంబంధించి నమోదైన కేసులో సత్యనారాయణ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే కేసులో పెళ్లకూరు మండల ఎంపీపీ శేఖర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో బలమైన పట్టున్న కామిరెడ్డి అరెస్ట్ తో స్థానిక వైసీపీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది.

## అర్హులైన రైతులకు సంక్షేమ పథకాలు

**మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

విజయనగరం,మార్చి16 : అర్హులైన రైతులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పెన్షన్లు కూడా ఇంటింటికి అందచేస్తున్న ఘనత తమదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న పథకాల గురించి ఇంటింటికి వెళ్లి అడుగుతున్నప్పుడు వారి ఆనందం ప్రత్యక్షంగా చూస్తున్నామని తెలిపారు. 'రైతన్న మీ కోసం' వారోత్సవాల్లో భాగంగా మామిడిపల్లి గ్రామంలో ఆమె రైతుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాల అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ మొత్తాలు పడ్డాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. రైతులు పంట వేసినప్పటి నుంచి గిట్టుబాటు ధర వచ్చేంతవరకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మంత్రితో ఏఎంసీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పరమేశు, డొంక అన్నపూర్ణమ్మ, బూస తౌడు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యం

**5,500కు పైగా విమానాలు రద్దు చేశాం**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

న్యూఢిల్లీ,మార్చి16 : ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రరాజ్య స్థావరాలపై దాడుల పేరిట ఈ ప్రాంతంలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి ఇప్పటి వరకు 5,500కు పైగా విమానాలు రద్దయినట్లు పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో వెల్లడించారు. ఇందులో భారత విమానయాన సంస్థలకు చెందిన 4,335, విదేశీ సంస్థలకు చెందిన 1,187 విమానాలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియాలో గగనతలం మూసివేతల కారణంగా ఈమేరకు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రస్తుత సంక్షోభ సమయంలో విమానయాన కార్యకలాపాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పౌర విమానయానశాఖ, డీజీసీఏలు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. అవకాశం లభించినప్పుడల్లా విమానాలు నడుపుతున్నాం. ఇలా ఇప్పటివరకు దాదాపు 2.19 లక్షల మందిని చేరవేశాం. ఇప్పటికీ కొన్ని గగనతలాలు మూసిఉన్నాయి. అవి అందుబాటులోకి వచ్చి, సురక్షిత పరిస్థితులు ఏర్పడినప్పుడే విమానాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకోగలవని ప్రశ్నోత్తరాల సమయంలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. గతేడాది డిసెంబరులో ఇండిగో విమానాలు పెద్దసంఖ్యలో రద్దయిన వ్యవహారంలో.. ప్రయాణికులకు ట్రావెల్ కూపన్ల రూపంలో రూ.163.92 కోట్ల మేర పరిహారం ఇప్పటికే అందినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రయాణికులకు మరింత పరిహారం చెల్లించేలా విమానయాన సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.

# మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షియల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడ ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024–25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40–45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హార్మూజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పదన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరుగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# ఆర్థిక లోటున్నా అపరిమిత ఉచితాలా?



ఎన్నికలు వస్తే చాలు ఉచిత పథకాల జాతర మొదలవుతుంది. పార్టీలు పోటీలు పడి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ముందూ వెనుకా చూడకుండా అపరిమిత ఉచితాలను ప్రకటిస్తుంటాయి.గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 1.30 మిలియన్ జనాభా గలిగిన బీహార్‌లో ఎన్‌డిఎ ప్రభుత్వం అపారమైన సంక్షేమ ప్యాకేజీని ప్రకటించింది. పోలింగ్ కేంద్రాలకు ఓట్లు వేయడానికి వెళ్లకముందే 5 కోట్ల మంది మహిళలు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన (ఎంఎంఆర్‌వై) పథకం కింద నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో నుంచి రూ. 10 వేలు వంతున అందుకోగలిగారు. దీనికి తోడు పెన్షన్ పథకం కూడా కలిపి రూ. 9420 కోట్ల వరకు అదనపు భారం పెరిగి రాష్ట్ర బడ్జెట్ ఆదాయంలో పదోవంతు వ్యయాన్ని కేటాయించవలసిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని బట్టి చూస్తే ఇప్పుడు తమిళనాడులో రానున్న ఎన్నికల కోసం పార్టీలు అపరిమితంగా ఉచితాలను ప్రకటించడంలో పోటీ పడుతున్నాయి. ప్రతి మహిళకు నెలనెలా ఉచితంగా రూ. 2000 నగదు అందిస్తామని అధికార పార్టీ డిఎంకె ప్రకటించగా, ఎఐఎడిఎంకె కూడా రూ. 2000 ప్రకటించింది. నటుడు విజయ్ నేతృత్వంలోని టివికె పార్టీ రూ. 2500 ప్రకటించింది. రియల్ ఎస్టేట్ సేవలు ఎలక్ట్రానిక్ కాగితం యాక్సెస్ ప్రయాణ ప్యాకేజీలు ఇక వన్‌టైమ్ సహాయం కింద నేరుగా రూ. 5000 నెలవారీ పంపిణీ చేస్తామని డిఎంకె వెల్లడించగా, ఎఐఎడిఎంకె రూ. 2000, టివికె రూ. 2500 ప్రకటించాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని డిఎంకె, ఎఐఎడిఎంకె ప్రకటించగా, టివికె ఇంతవరకు ఎలాంటి హామీ ఇవ్వలేదు. విద్యార్థులకు ఉచితంగా లాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని డిఎంకె హామీ ఇవ్వగా, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎఐఎడిఎంకె ప్రకటించింది. విద్యార్థులు చదువు సాగేలా సహాయం చేస్తామని టివికె వెల్లడించింది. మహిళలకు స్కూటర్ల కొనుగోలులో రూ. 25,000 సబ్సిడీ కల్పిస్తామని ఎఐఎడిఎంకె ప్రకటించింది. 8 గ్రాముల బంగారం మహిళలకు బహుమతిగా అందిస్తామని టివికె వెల్లడించింది. రైతులకు ప్రస్తుతం సబ్సిడీలు కలిస్తున్నామని డిఎంకె వెల్లడించగా, మత్స్య కార్మికులకు, గ్రామీణ సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిస్తామని ఎఐఎడిఎంకె వెల్లడించింది. రైతులకు రుణ మాఫీ చేస్తామని టివికె ప్రకటించింది. పొంగల్‌తోపాటు ఇతర పండగలకు నగదు సహాయం చేస్తామని డిఎంకె వెల్లడించగా, రూ. 1000 వంతున పొంగల్ బహుమానం ఇస్తామని ఎఐఎడిఎంకె ప్రకటించింది. ూశ్రీంశీ =ఝు – పసిప్రాయాన్ని కాటేస్తున్న హెచ్ఐవి టివికె మాత్రం ఇంతవరకు దీని గురించి స్పష్టం చేయలేదు. తమిళనాడులో ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాపై భారీ భారం పడుతోంది. 202425 బడ్జెట్ అంచనాల ప్రకారం ఉచిత విద్యుత్, మహిళలకు నగదు బదిలీ వంటి పథకాలకు సబ్సిడీల రూపంలో వేలకోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన రెవెన్యూ లోటు రూ. 44,097 కోట్లుగా తేలగా, ఈ రెవెన్యూ లోటులో ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి విద్యుత్ సంస్థకు ఇచ్చే నష్ట భర్తీ సబ్సిడీ రూ. 17,117 కోట్లుగా ఉంది. కలైంజ్ఞర్ మహిళా హక్కుల పథకం కింద మహిళలకు నెలకు రూ. 1000 వంతున అందించే పథకానికి రూ. 13,720 కోట్లు కేటాయించవలసి వస్తోంది. దీనివల్ల 1.15 కోట్ల మంది లబ్ధి పొందుతారు. సమగ్రంగా చెప్పాలంటే తమిళనాడులో ఉచిత విద్యుత్, నగదు బదిలీ పథకాల వల్ల ఏటా రూ. 30,000 కోట్ల నుండి రూ. 50,000 కోట్ల వరకు లేదా అంతకంటే ఎక్కువ భారం ప్రభుత్వ ఖజానాపై పడుతోంది. సబ్సిడీలు, గ్రాంట్ల రూపంలో చెల్లించవలసిన మొత్తం 2024 25లో రాష్ట్ర రెవెన్యూ ఆదాయంలో రూ. 3,48,289 కోట్లుగా తేలింది. 2026 మార్చి 31 నాటికి తమిళనాడు నికర అప్పు రూ. 9,29,959 కోట్లకు చేరిందంటే తమిళనాడు ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మరి కొన్ని అపరిమిత ఉచితాలను ప్రకటించడం ఆర్థికంగా ఎంతవరకు నెట్టుకు రాగలదో చెప్పలేం. బడుగు వర్గాలకు ఉచితంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పనిచేసే మహిళలకు టూవీలర్లు, ఉచితంగా లేదా సబ్సిడీపైన సంవత్సరానికి ఉచితంగా ఆరు వంటగ్యాస్ సిలిండర్లు, పెళ్లిళ్లకు బంగారు కానుకలు, సిల్కు చీరలు, విద్యార్థులకు లాప్‌టాప్, స్కూటర్లు, బేబీ కిట్లు, శానిటరీ ప్యాడ్‌లు ఇవన్నీ ఇస్తామని అన్ని పార్టీలు ప్రకటిస్తున్నాయి. ూశ్రీంశీ =ఝు – గ్లోబల్ సౌత్ నాయకత్వ 'సౌందర్యం' ఈ ఉచితాల సంస్కృతిపై సుప్రీం కోర్టు కూడా గట్టిగా హెచ్చరించింది. తమిళనాడు ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకంపై దాఖలైన వ్యాజ్యం సందర్భంగా సుప్రీం కోర్టు ఉచితాలపై తీవ్రంగా స్పందించింది. త్వరలోనే ఎన్నికలు జరగనున్న తమిళనాడులో ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత విద్యుత్ పథకం కల్పించేందుకు డిఎంకె ప్రభుత్వం ఆమోదించింది. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, సబ్సిడీల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్రాలు అభివృద్ధికి నిధులు కేటాయించక పోవడంపై తప్పుపట్టింది. ముఖ్యంగా ఆర్థిక స్తోమత ఉన్నవారికి విచక్షణా రహితంగా ఉచిత పథకాలను అందజేయడం వల్ల పనిచేయకుండానే ప్రతిఫలం లభించే సంస్కృతి ఏర్పడిందని హెచ్చరించింది. మరిన్ని కనుగొనండి ఎడిటోరియల్ సేవలు పెట్టుబడి సేవలు ఆధ్యాత్మిక కంటెంట్ ఈ పథకాన్ని చివరి నిమిషంలో ఎందుకు ప్రకటించారో వివరించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించే ఉచితాలను ఇచ్చే విధానాన్ని పునః సమీక్షించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఉచిత ఆహారం, విద్యుత్‌ను అందించడం కొనసాగిస్తే వాస్తవ అభివృద్ధికి ఎలా నిధులు సమకూర్చుకుంటారో చెప్పాలని నిలదీసింది. ఇలా పంచుకుంటూ పోతే అభివృద్ధికి ఒక్కపైసా కూడా మిగలదని మండిపడింది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాలకు ఇది వర్తిస్తుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడంలో వాస్తవాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడం అత్యంత అవసరం.

# గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

### తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మోహరింపు

తైపీ,ఫిబ్రవరి 16 : గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్‌కూ స్పష్టం చేశారు.

# హర్మ్యూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు


### ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా
### సంయమనం పాటించాలన్న జపాన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 : హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్టు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది. బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్టు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

# భారీగా పెరిగిన ముడి చమురు ధరలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంధన రవాణాకు అంతరాయం కలుగుతున్న కారణంగా ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికాలు దాడులు కొనసాగించడం తో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ చమురు ధరలు మరోసారి 100 డాలర్లను దాటాయి. బ్యారెల్ ధర 106 డాలర్లకు చేరుకోగా,ధర సుమారు 2.6 శాతం పెరిగి 101 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తర్వాత చమురు మార్కెట్లలో గణనీయమైన పెరుగుదల నమోదై, ధరలు దాదాపు 40 శాతం వరకు పెరిగి 2022 తర్వాతి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇంధన రవాణా భద్రతను కాపాడేందుకు ప్రపంచ దేశాలు కలసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాలతో చర్చలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

# స్వర్గానికి దారిచూపే సద్భావం



ఆధ్యాత్మికం

'తల్లిదండ్రులతో సద్భావంతో మెలగండి. బంధువులూ, అనాథలూ, నిరుపేదలతో ఉన్నతంగా వ్యవహరించండి. ఇరుగుపొరుగు, మిత్రులు, బాటసారులు, దాసీ జనంతో ఉదార బుద్ధితో నడుచుకోండి' అని దివ్య ఖురాన్‌లో అల్లాహ్ ఉద్బోధించారు. దీన్నిబట్టి మన అమ్మానాన్నలు, బంధువుల పట్ల మనం ప్రదర్శించాల్సిన గౌరవం, వారిపట్ల మనకున్న హక్కులు, బాధ్యతలు ఏమిటో తెలుస్తున్నది. ఇస్లాం ప్రవచనం ప్రకారం మనల్ని చిన్నప్పుడు కంటికి రెప్పలా కాపాడిన మన తల్లిదండ్రులను వారి ముసలితనంలో కంటికి రెప్పలా కాపాడుకోవాలి. వారు మనకు విసుగు తెప్పించినప్పటికీ 'ఛీ' అని అనకూడదు. ఇక బంధువులు మనతో అనుచితంగా ప్రవర్తించినా, మనతో తెగదెంపులు చేసుకున్నా వారిపట్ల 'సిలారహ్మీ' (బంధుప్రేమ) కలిగి ఉండాలి. వారితో మంచిగా మెలగడం చాలా అవసరం. 'నీతో సత్సంబంధాలు పెట్టుకున్న వారితో నేనూ సత్సంబంధాలు పెట్టుకుంటాను. నీతో తెగదెంపులు చేసుకొనే వారితో నేనూ తెగదెంపులు చేసుకుంటా' అని అల్లాహ్ సృష్టిరాశులను సృష్టించినప్పుడు బంధుత్వానికి అభయమిచ్చారు. బంధువులను తెగదెంపులు చేసుకొనేవాడు స్వర్గంలోకి ప్రవేశించడని ఆయన స్పష్టం చేశారు. బంధువులను విడదీయడం లాంటి పాపకార్యాలకు పాల్పడకూడదని ఇస్లాం హెచ్చరిస్తున్నది. దానధర్మాల విషయంలో నిరుపేద బంధువులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇస్లాం హదీసుల హితవాక్యాల నేపథ్యంలో తల్లిదండ్రులు, బంధువుల పట్ల గౌరవం కలిగి ఉండి, వారిపట్ల కలిగి ఉన్న హక్కులను, బాధ్యతలను నెరవేర్చాలి.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం



**-అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళి అర్పించిన డిప్యూటీ సిఎం పవన్**

**అమరావతి,మార్చి16(నినాదం):** తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

**అమరావతి,ఫిబ్రవరి 16(నినాదం):** ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్లు యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

**స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం**

**అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి**

**58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం**

**అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,మార్చి16(నినాదం):** అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు... యాగప్రవేశంతో ప్రారంభం

**నంద్యాల,మార్చి16(నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు. తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

# అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగలను పట్టుకున్న పోలీసులు





**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) మార్చి 16.(నినాదం):** భైంసా పట్టణంలో మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించేందుకు ప్రయత్నించిన అంతర్రాష్ట్ర దొంగలను భైంసా టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం ద్వారా పోలీసులు తమ సమర్థతను చాటుకున్నారు.ఘటన వివరాల్లోకి వెళ్తే:ఈ నెల 13వ తేదీన ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో, భైంసా పట్టణంలోని ఖడ్డా హోటల్ సమీపంలో ఒక మహిళ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను వెంబడించారు. అదును చూసి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కోవడానికి ప్రయత్నించగా, సదరు మహిళ అప్రమత్తమై గట్టిగా కేకలు వేసింది. దీంతో భయాందోళనకు గురైన నిందితులు అక్కడి నుండి పరారయ్యారు.

**పోలీసుల సత్వర దర్యాప్తు:**
ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భైంసా టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల మార్గదర్శకత్వంలో, నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్ (ఐపీఎస్) పర్యవేక్షణలో భైంసా టౌన్ సీఐ సాయికుమార్ మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితులను గుర్తించారు. దర్యాప్తులో నిందితులు మహారాష్ట్రలోని బేంద్రి గ్రామానికి చెందిన వారుగా తేలింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, వారిని కోర్టులో హాజరుపరిచి రిమాం డ్‌కు తరలించారు.

**అప్రమత్తంగా ఉండాలి - సీఐ సాయికుమార్:**
ఈ సందర్భంగా భైంసా టౌన్ సీఐ సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రజలు ముఖ్యంగా మహిళలు ఒంట రిగా వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహ నాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేరస్తుల ఆటకట్టించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

# యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ముట్టడి..






**చెన్నూర్ మార్చి 16(నినాదం):** తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ మార్గదర్శకత్వంలో పార్లమెంట్ ముట్టడించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియా జుద్దీన్ దేశ ప్రయోజనాలకు విరుద్ధం గా ఉన్న ఇండో యుఎస్ ట్రేడ్ డీల్ ను వెంటనే రోల్ బ్యాక్ చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలి పారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకట స్వామి మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మార్గదర్శకత్వంలో, అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇంచార్జ్ మనీష్ షర్మ మరియు అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ పిలుపు మేరకు, అలాగే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్ మరియు అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నట్లు తెలిపారు ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం రైతుల విరోధి, కార్మికుల విరోధి, యువత భవిష్యత్తు విరోధిగా మారిందని విమర్శించారు. 2014లో అధికా రంలోకి వచ్చినప్పుడు ప్రతి సంవ త్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయలేదని, ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం 14 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉందని తెలిపారు. దాంతో దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతోందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి రావలసిన ఫ్యాక్టరీలు రాకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతోందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలు స్థాపించకపోవడం వల్ల ఈ ప్రాంత యువతకు రావలసిన ఉద్యోగ అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ యువత, రైతులు, కార్మికుల హక్కుల కోసం యూత్ కాంగ్రెస్ పోరాటం కొనసాగు తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్వి హరికృష్ణ యాదవ్, ఆమెర్ సోహెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు దేశ నలుమూలల నుండి వచ్చిన నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకం





**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, మార్చి 16. (నినాదం):** భారత జనాభా గణన - 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అధికారులు చేపట్టే జనగణన ఆధారంగానే ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా ప్రయోజనాల రూపకల్పనలో జనగణన ప్రక్రియ ఆధారం అని అన్నారు. దేశాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే జనాభా గణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బం దీగా నిర్వహించాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులకు తావు ఉండకూడదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని వివరించారు. ఎటువంటి సందే హాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జనగణన ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించి, విజయవంతం చేయాల న్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికా రులకు జనగణనకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

## భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి




**వలిగొండ, మార్చి 16 (నినాదం):** గౌరెల్లి, ఛత్తీస్ ఘడ్ హైవే రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన నష్ట పరిహారం అందజేయాలని మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణం భూ నిర్వాసులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దాసిరెడ్డిగూడెం, మల్లేపల్లి, ప్రొద్దుటూరు, ఎద్దులగూడెం, రెడ్లరేపాక, లోతుకుంట, వర్కట్ పల్లి, సంగెం గ్రామాల్లో కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువకు మూడింతలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని, రైతులకు అన్యాయం చేసే చర్యలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకొని భూములు కోల్పోతున్న రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పనుమటి మమత నరేందర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పల్సం రమేష్, రాపోలు గోపి, రైతులు మల్ల రవీందర్, భీమిడి మల్లారెడ్డి, మల్ల సత్యనారాయణ, నారి రమేష్, కోనపురి శ్రీశైలం, దేవరపల్లి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



**మంచిర్యాల, మార్చి 16 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయా లని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేట లోని చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యా ర్థులకు భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
KALYANDURG
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
19.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Survey No.433-2,
Mudigallu Road, Kalyandurgam,
Anantapur District, Andhra Pradesh State,
Pin - 515761.
Phone No - 08497220350,
09188903076, 08138912131.
Email id : mgkal2617@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
KURNOOL - PULA BAZAR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
19.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, D.No.18/152,
Nehru Road, Pula Bazar Street,
Kurnool, Kurnool District,
Andhra Pradesh State, Pin - 518001.
Phone No - 08518245552,
09188903098, 08138912394.
Email id : mgpul3717@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
KURNOOL - PARK ROAD
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
19.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Elevated Ground Floor,
D.No.40/381, Vidya Nagar, Park Road,
Kurnool, Kurnool District,
Andhra Pradesh State, Pin - 518001.
Phone No - 08518225220,
09188903086, 08138912186.
Email id : mgpar3160@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
NANDIKOTKUR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
18.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Sy. No.380,381,
D.No.11/806, Housing Board Colony,
MIG No.1, Nandyal Road,
Nandikotkur, Kurnool District,
Andhra Pradesh State, Pin – 518401.
Phone No - 08513280334,
09188903078, 08138912140.
Email id : mgnan2619@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

## చరిత్రలో తొలిసారి.. ఎన్నికల కమిషనర్‌పై

# 'అవిశ్వాస' అస్త్రం!

### 193 మంది ఎంపీల ఉమ్మడి సంతకం!

**(లోక్‌సభ 130.. రాజ్యసభ 63: జ్ఞానేష్ కుమార్‌కు 193 మంది ఎంపీల 'బహిష్కరణ' నోటీసు! వ్యవస్థల పతనంపై పార్లమెంటరీ అస్త్రం: సీఈసీ తొలగింపు నోటీసు వెనుక అసలు కథ ఇదేనా?)**

భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు అత్యున్నత స్థాయి రక్షణలు కల్పించబడ్డాయి. ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఏ విధంగా అయితే పదవి నుండి తొలగిస్తారో, అదే తరహా అత్యంత కఠినమైన ప్రక్రియను ఇక్కడ కూడా అనుసరించాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోని నిబంధనల మేరకు ఇటువంటి తొలగింపు నోటీసును పార్లమెంటులో ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు లేదా రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలి. అయితే ప్రస్తుతం ప్రతిపక్షాలు ఆ కనీస సంఖ్యను భారీ మెజారిటీతో అధిగమించాయి. లోక్‌సభ నుండి 130 మంది మరియు రాజ్యసభ నుండి 63 మంది సభ్యులతో కలిపి మొత్తం 193 మంది సంతకాలతో ఈ నోటీసును సిద్ధం చేయడం వెనుక విపక్షాల మధ్య ఉన్న బలమైన ఏకాభిప్రాయం స్పష్టమవుతోంది. ఇది కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, దేశ ఎన్నికల నిర్వహణ తీరుపై మరియు రాజ్యాంగబద్ధ సంస్థల స్వయం ప్రతిపత్తిపై ప్రతిపక్షాలకు ఉన్న తీవ్ర అసంతృప్తికి పరాకాష్టగా మనం భావించవచ్చు.

ప్రజాస్వామ్య సౌధానికి పునాది వంటి ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లోపించిందన్న అనుమానాలు బలపడటమే ఈ అసాధారణ చర్యకు ప్రధాన కారణం.

ఈ వివాదానికి దారితీసిన నేపథ్యాన్ని పరిశీలిస్తే, గత కొంతకాలంగా ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. గతంలో నియామక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉండేవారు, ఇది వ్యవస్థపై ప్రజలకు ఒక రకమైన నమ్మకాన్ని కలిగించేది. కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ప్రకారం ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ఒక కేంద్ర మంత్రిని చేర్చారు. దీనివల్ల నియామక ప్రక్రియలో ప్రభుత్వానిదే పైచేయి అవుతుందని, తద్వారా ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోయి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే ప్రమాదం ఉందని విపక్షాలు మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జ్ఞానేష్ కుమార్ నియామకం కూడా ఇటువంటి ఉత్కంఠ భరితమైన మరియు వివాదాస్పదమైన పరిస్థితుల మధ్యే జరిగింది. ఈ నియామక విధానం వల్ల ఎన్నికల కమిషన్ పనితీరుపై ఉండాల్సిన నిష్పక్షపాత వైఖరి సన్నగిల్లుతోందని ప్రతిపక్ష ఎంపీలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నారు. ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసే వ్యక్తులు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉంటే, దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గత కొన్ని ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల షెడ్యూల్ రూపకల్పన నుంచి మొదలుకొని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు వరకు కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు వివాదాస్పద ప్రసంగాలు చేసినప్పుడు లేదా నిబంధనలను ఉల్లంఘించినప్పుడు నోటీసులు ఇవ్వడంలో జాప్యం చేస్తూ, అదే సమయంలో విపక్ష నేతలపై కఠినంగా వ్యవహరిస్తున్నారనేది ప్రధాన విమర్శ. దీనికి తోడు ఈవీఎంల విశ్వసనీయత మరియు వీవీప్యాట్ స్లిప్పుల పూర్తి స్థాయి లెక్కింపుపై విపక్షాలు లేవనెత్తిన సాంకేతిక సందేహాలను నివృత్తి చేయడంలో కమిషన్ విఫలమైందని వారు భావిస్తున్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా లోపాలు వంటి అంశాలను కూడా ఈ నోటీసులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ అంశాలన్నీ క్రమంగా పోగుపడి నేడు ఏకంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌పైనే అవిశ్వాసం ప్రకటించే స్థాయికి చేరుకున్నాయి. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే ఎన్నికల సంఘంపై ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఉండాలి, కానీ నేడు ఆ నమ్మకం సడలుతుండటం ఆందోళనకరమైన పరిణామం.

రాజ్యాంగంలోని అధికరణ 124(4) ప్రకారం, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత ఆధారంగానే ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుండి తొలగించడం సాధ్యమవుతుంది. ఈ నోటీసును ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్ నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఒకవేళ వారు ఈ నోటీసును ఆమోదిస్తే, ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆ కమిటీ జరిపే విచారణలో ఆరోపణలు నిజమని తేలితేనే పార్లమెంటులో దీనిపై చర్చకు మరియు ఓటింగ్ కు అవకాశం ఉంటుంది. అక్కడ కూడా ఉభయ సభల్లో విడివిడిగా హాజరై ఓటు వేసిన సభ్యులలో మూడింట రెండొంతుల మెజారిటీతో తీర్మానం నెగ్గాల్సి ఉంటుంది. ప్రస్తుత పార్లమెంటులోని సంఖ్యాబలాన్ని బట్టి చూస్తే ప్రతిపక్షాలకు ఈ స్థాయి మెజారిటీ సాధించడం కష్టమైన పనే అయినప్పటికీ, 193 మంది ఎంపీల సంతకం అనేది ప్రభుత్వానికి మరియు ఎన్నికల సంఘానికి ఒక బలమైన నైతిక మరియు రాజకీయ హెచ్చరికగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక వ్యక్తిని పదవి నుండి తొలగించే ప్రయత్నం మాత్రమే కాదు, దేశంలోని ప్రతి వ్యవస్థలో పారదర్శకతను మరియు జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే ఒక చారిత్రక ఉద్యమంగా రాజనీతిజ్ఞులు దీనిని విశ్లేషిస్తున్నారు. ఈ పరిణామం భారత రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. రాజ్యాంగబద్ధ సంస్థల నియామకాల్లో పారదర్శకత ఉండాలని, అవి ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకూడదని ఈ ఉదంతం మరోసారి దేశానికి గుర్తు చేస్తోంది. ఒక వ్యక్తిని పదవి నుండి తొలగించడం కంటే, ఆ వ్యవస్థపై ప్రజలకు మళ్లీ నమ్మకం కలిగించడం ఇప్పుడు ప్రధాన సవాలుగా మారింది. ఎన్నికల కమిషన్ వంటి సంస్థలు కేవలం చట్టబద్ధంగా ఉంటే సరిపోదు, అవి నైతికంగా కూడా అత్యున్నత ప్రమాణాలను పాటించాలి. ప్రతిపక్షాల ఈ అసాధారణ చర్య కేవలం ఒక తీర్మానం మాత్రమే కాదు, అది దేశ ఎన్నికల వ్యవస్థలో సమూల సంస్కరణల కోసం మరియు పారదర్శకత కోసం వినిపిస్తున్న హెచ్చరిక గంట. ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటి వ్యవస్థ నిటారుగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. రానున్న రోజుల్లో పార్లమెంటులో జరిగే పరిణామాలు భారత ప్రజాస్వామ్య పరిణతికి ఒక అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ఈ వివాదం కేవలం వ్యక్తులకు పరిమితం కాకుండా, వ్యవస్థలను ప్రక్షాళన చేసే దిశగా అడుగులు పడాలని దేశం ఆశిస్తోంది. ఈ చారిత్రక ఘట్టం ముగిసే సమయానికి భారత ఎన్నికల వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందా లేదా రాజకీయ చదరంగంలో మరో పావుగా మిగిలిపోతుందా అనేది కాలమే నిర్ణయించాలి. సామాన్య పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కవచంలా ఉండాల్సిన కమిషన్, రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువు కావడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అయినప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో ఎంపీలు ఏకమై స్వరం వినిపించడం ద్వారా దేశంలో బలమైన ప్రతిపక్షం ఉందని, అది రాజ్యాంగ ఉల్లంఘనలను సహించబోదని స్పష్టమైన సంకేతాలను పంపింది. రాజ్యాంగ వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడం అనేది కేవలం రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి భారతీయుడి బాధ్యత. రానున్న రోజుల్లో పార్లమెంటులో ఈ అంశంపై జరిగే వాదోపవాదాలు భారత దేశ ఎన్నికల సంస్కరణల దిశను నిర్దేశించనున్నాయి. ముగింపులో, జ్ఞానేష్ కుమార్ పై వచ్చిన ఆరోపణల నిగ్గు తేలడం ద్వారా మాత్రమే వ్యవస్థల పై ప్రజల నమ్మకం పునరుద్ధరించబడుతుంది.



వెంకగారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

ఎడిటోరియల్

# అందరికీ టీకా ఔషధ ఆరోగ్య గొడుగులు పట్టలేమా!

### (16 మార్చి "జాతీయ టీకా దినోత్సవం" సందర్భంగా)

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగుతున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 16 మార్చిన "జాతీయ టీకా దినోత్సవం" లేదా "నేషనల్ వ్యాక్సినేషన్ డే" పాటించుట 1995 నుంచి కొనసాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పని చేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయబడుతున్నాయి.

**పల్స్ పోలియో ప్రోగ్రామ్ :**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాలుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూలనకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటించడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిఫ్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావైరస్, జపనీస్ ఎన్సిఫలైటిస్, రుబెల్లా, న్యూమోకోకల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమేయడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి.

**జాతీయ టీకా దినోత్సవం-2026 ఇతివృత్తం:**

2026 జాతీయ టీకా దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ టీకాలు మానవీయ సుసాధ్యాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధనుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవాసులందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## 376 పరుగుల భాగస్వామ్యం...

# టెస్ట్ క్రికెట్‌ను మార్చిన రోజు

### ఫాలో ఆన్ నుంచి విజయం వరకు... కోల్‌కతా టెస్ట్ చరిత్ర.. 25 వసంతాల చిరస్మరణీయ కోల్కతా టెస్టు

**టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుత మ్యాచ్‌లు జరిగినప్పటికీ, ఓటమి అంచుల నుండి అద్భుత విజయాన్ని సాధించిన కొన్ని సంఘటనలు మాత్రమే శాశ్వతంగా గుర్తుండి పోతాయి. అలాంటి చిరస్మరణీయ ఘట్టాలలో అత్యంత ప్రముఖమైనది 2001లో ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరిగిన భారత్–ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్. కోల్కతాలోని ప్రసిద్ధ క్రికెట్ మైదానం ఈడెన్ గార్డెన్స్ 2001 మార్చి 11 నుంచి 15 వరకు జరిగిన భారత్–ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్ టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప పునరాగమనాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత క్రికెట్ చరిత్రలో అపూర్వమైన మలుపు తీసుకొచ్చింది. ఆ మ్యాచ్ కేవలం ఒక విజయం మాత్రమే కాదు; భారత జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మహత్తర మలుపుగా నిలిచింది. అప్పటి వరకు ప్రపంచ క్రికెట్‌పై అప్రతిహత ఆధిపత్యం ప్రదర్శిస్తున్న ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టును ఓడించి భారత జట్టు సాధించిన ఈ విజయం భారత క్రికెట్‌కు కొత్త ఆత్మవిశ్వాసాన్ని అందించింది. ఓటమి అనివార్యమని కనిపించిన మ్యాచ్‌ను చరిత్రాత్మక విజయంగా మలచిన ఈ సంఘటన టెస్ట్ క్రికెట్‌లో గొప్ప పునరాగమనాల్లో ఒకటిగా శాశ్వతంగా నిలిచి పోయింది.**



2001 సంవత్సరంలో భారత్‌లో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించింది. ఆ సమయంలో ఆస్ట్రేలియా జట్టు అపూర్వమైన విజయపరంపరతో ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా 16 టెస్ట్ మ్యాచ్‌లను గెలుచుకుని కొత్త రికార్డు సృష్టించిన ఆస్ట్రేలియా జట్టు, భారత్ పర్యటనలో కూడా అదే దూకుడు కొనసాగించింది. ముంబైలో జరిగిన తొలి టెస్ట్‌లో భారత్‌ను10 వికెట్ల తేడాతో ఓడించి సిరీస్‌లో 1–0 ఆధిక్యాన్ని సాధించింది. తదుపరి మ్యాచ్ కోసం రెండు జట్లు కోల్‌కతాకు చేరుకున్నాయి.

కోల్‌కతాలోని చారిత్రక ఈడెన్ గార్డెన్స్ మైదానం దాదాపు లక్షమందికి పైగా ప్రేక్షకులను ఆతిథ్యం ఇచ్చే భారతదేశం లోనే అత్యంత ప్రసిద్ధ క్రికెట్ వేదిక. అలాంటి చారిత్రక వేదికలో ప్రారంభమైన రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి రెండు రోజులు పూర్తిగా ఆస్ట్రేలియా ఆధీనంలోనే సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ స్టీవ్ వా అద్భుత శతకం సాధించి 110 పరుగులు చేయగా, ఓపెనర్ మాథ్యూ హేడెన్ 97 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశారు. భారత బౌలర్లకు ఈ ఇన్నింగ్స్‌లో ఎక్కువ అవకాశాలు లభించలేదు. అయితే భారత స్పిన్నర్ హర్భజన్ సింగ్ అద్భుత ప్రదర్శనతో 7 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను అదుపులో పెట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లోనే ఆయన హ్యాట్రిక్ సాధించడం భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలిచింది.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌కు ప్రతిగా బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ తీవ్రంగా నిరాశపరిచింది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు భారత బ్యాట్స్‌మెన్లు నిలువలేక పోయారు. కేవలం 171 పరుగులకే భారత్ ఆలౌట్ అయింది. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు 274 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ వా వెంటనే భారత్‌ను ఫాలో–ఆన్ ఆడమని నిర్ణయించాడు. సాధారణంగా టెస్ట్ క్రికెట్‌లో ఫాలో–ఆన్ పరిస్థితి వచ్చినప్పుడు ఆ జట్టు ఓటమి దిశగా సాగుతుందని భావిస్తారు. కోల్‌కతా మ్యాచ్‌లో కూడా పరిస్థితి అదే విధంగా కనిపించింది.

ఫాలో–ఆన్ ఇన్నింగ్స్‌లో భారత్ ప్రారంభంలో కొంత మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ, త్వరలోనే మళ్లీ ఒత్తిడికి గురైంది. ఒక దశలో భారత్ 115 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. తరువాత కెప్టెన్ సౌరవ్ గంగూలీ కూడా త్వరగా ఔట్ అయ్యేసరికి భారత్ 232 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇంకా ఆస్ట్రేలియాకు భారీ ఆధిక్యం కొనసాగుతూనే ఉంది. ఆ సమయంలో మ్యాచ్ పూర్తిగా ఆస్ట్రేలియా వైపే సాగుతుందని అందరూ భావించారు.

అయితే అదే సమయంలో భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే ఒక భాగస్వామ్యం ప్రారంభమైంది. క్రీజులో ఉన్న వి.వి.ఎస్. లక్ష్మణ్ మరియు రాహుల్ ద్రావిడ్ అద్భుత సహనంతో, అచంచల ధైర్యంతో బ్యాటింగ్ ప్రారంభించారు.

నాలుగో రోజు ఆటలో ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు దాదాపు పూర్తి రోజు పాటు వికెట్ కోల్పోకుండా నిలబడడం క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటనగా నిలిచింది. ఆస్ట్రేలియా బౌలర్లు ఎంత ప్రయత్నించినా వీరి వికెట్ పడలేదు. ఒక్కో రన్ చొప్పున మ్యాచ్ గమనాన్ని నెమ్మదిగా మార్చారు.

లక్ష్మణ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బ్యాటింగ్ కళాత్మకతకు, టైమింగ్‌కు ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. చివరకు అతను 281 పరుగులు చేసి చారిత్రక ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఇది అప్పటివరకు భారత ఆటగాడు చేసిన అత్యధిక టెస్ట్ స్కోర్లలో ఒకటిగా నిలిచింది. మరోవైపు రాహుల్ ద్రావిడ్ కూడా అసాధారణ సహనంతో 180 పరుగులు చేసి లక్ష్మణ్‌కు అద్భుత సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 376 పరుగుల అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం మ్యాచ్ దిశను పూర్తిగా మార్చేసింది.

వీరి అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్ 254 పరుగుల స్థితి నుంచి భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. చివరకు భారత్ 657 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో ఆస్ట్రేలియాకు విజయం కోసం 384 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఫాలో–ఆన్ ఆడిన జట్టు ఇంత భారీ స్కోరు సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటన.

చివరి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మొదట బలంగా కనిపించింది. ఓపెనర్లు మంచి ప్రారంభాన్ని అందించారు. కానీ మళ్లీ హర్భజన్ సింగ్ తన స్పిన్ మాయతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ క్రమాన్ని కుదిపేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఆయన 6 వికెట్లు తీసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించాడు. కీలక సమయంలో సచిన్ టెండూల్కర్ కూడా స్పిన్ బౌలింగ్‌తో మూడు వికెట్లు తీసి జట్టుకు కీలక సహాయం అందించాడు. చివరకు ఆస్ట్రేలియా జట్టు 212 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ 171 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.

ఈ విజయం టెస్ట్ క్రికెట్ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచింది. ఫాలో–ఆన్ అనంతరం మ్యాచ్ గెలిచిన సంఘటనలు ప్రపంచ క్రికెట్ చరిత్రలో చాలా తక్కువ. కోల్‌కతా టెస్ట్ మ్యాచ్ ఆ అరుదైన విజయాల్లో ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా ఈ విజయం ఆస్ట్రేలియా వరుసగా 17వ టెస్ట్ విజయాన్ని సాధించాలన్న ఆశలను కూడా భగ్నం చేసింది.

ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మానసిక విప్లవాన్ని తెచ్చింది. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ నాయకత్వంలో భారత జట్టు మరింత ధైర్యంగా ఆడడం ప్రారంభించింది. ప్రపంచంలో అత్యంత బలమైన జట్టును ఓడించడం భారత ఆటగాళ్లలో అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపింది. తరువాత చెన్నైలో జరిగిన మూడో టెస్ట్‌లో కూడా భారత్ విజయం సాధించి సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది.టెస్ట్ చరిత్రలో ఫాలో–ఆన్ తర్వాత గెలిచిన 3వ మ్యాచ్.

2001 కోల్‌కతా టెస్ట్ కేవలం ఒక క్రికెట్ మ్యాచ్ మాత్రమే కాదు; అది భారత క్రికెట్ ఆత్మవిశ్వాసాన్ని మలిచిన చారిత్రక ఘట్టం. ఓటమి అంచుల నుంచి విజయాన్ని అందుకున్న ఆ మ్యాచ్‌లో లక్ష్మణ్–ద్రావిడ్ భాగస్వామ్యం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. ఆ రోజు ఈడెన్ గార్డెన్స్ మైదానంలో వారు నిర్మించిన 376 పరుగుల భాగస్వామ్యం కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు; అది భారత క్రికెట్ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే గర్వకారణమైన అధ్యాయం.


రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

## మార్చి 16...
## పొట్టి శ్రీరాములు జయంతి

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరుతున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు.

''మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి'' అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. ''ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది''. తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. ''ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు'' అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. ''మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన



ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు'' అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. ''మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి'' అని పేర్కొన్నారు.

దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు..

''ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది.''

ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. ''మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15–20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృథా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి.'' అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. ''నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు'' అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. ''ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు''. ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# డెబ్బై ఏండ్లయినా.. సరైన రోడ్డు లేకపాయే..!!

## ఇరుకు రోడ్డే దిక్కు.. అదుపుతప్పితే ప్రాణాలు హుళుక్కు..

అనాధిగా రోడ్డు లేక అవస్థలు పడుతున్న తండా వాసులు..
పంచాయతీ ఏర్పడినా మోక్షం లేని వైనం..
ప్రకటనలకే ఎమ్మెల్యే హామీ పరిమితమా..!?
దత్తత తీసుకుని వదిలేసిన కేటిపిఎస్
మా మొర ఆలకించాలని దుదియాతండా వాసుల వేడుకోలు.





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి16(నినాదం): స్వాతంత్ర్యం వచ్చి దాదాపు డెబ్బై ఏండ్లు గడిచినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దుదియా తండాకు ఇప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తండాకు వెళ్లే మార్గం కేవలం 9 అడుగుల వెడల్పుతో కేటీపిఎస్ కాలువ కట్టపై ఉండటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు వెళ్లడం కూడా కష్టంగా మారుతోంది. కొద్దిగా అదుపుతప్పినా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకు రోడ్డు కారణంగా తరచూ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని, మూగజీవాలు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా సరిగా చేరలేని పరిస్థితి ఉందని తండా వాసులు చెబుతున్నారు. పాలకులు మారుతున్నారే తప్ప మా సమస్య పరిష్కారం కావడం లేదని, ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



### పంచాయతీ ఏర్పడినా మోక్షం లేని వైనం..

గతంలో ఈ తండా రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో భాగంగా ఉండేది. 2018లో ప్రత్యేక పంచాయతీగా ఏర్పడినప్పటికీ తండాకు రోడ్డు సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది. పంచాయతీ ఏర్పడినా అభివృద్ధి పనులు జరగకపోవడంతో తండా ప్రజలు నిరాశ చెందుతున్నారు. పాలకులు మారుతున్నారు తప్ప మా గోడు తీర్చేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుదియా తండా పంచాయతీ పరిధిలోని సూర్యాతండా నుండి కరకవాడు ఆరఅండ్‌బీ రోడ్డు వరకు కలిపేలా సుమారు కిలోమీటర్నర రహదారి నిర్మాణం అత్యవసరమని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ రహదారి నిర్మాణం జరిగితే తండా ప్రజలకు రాకపోకలు సులభం అవుతాయని, అత్యవసర సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని వారు అంటున్నారు. పక్కనే ఉన్న పాల్వంచకు పోవాలంటే నానా తంటాలు పడాల్సి వస్తోందని, ఏదైనా పని నిమిత్తం కొత్తగూడెం పోవాలంటే దాదాపు 25 కిలోమీటర్లు ప్రయాణించాల్సి రావడంతో అధిక భారం పడుతోందని వాపోతున్నారు.

### రోడ్డు సమస్య వాస్తవమే..
**బానోత్ రమేష్, దుదియాతండా సర్పంచ్**



మా గ్రామానికి మా చిన్నతనం నుంచి రోడ్డులేక అవస్థలు పడుతున్న మాట వాస్తవమే. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడం, కేటిపిఎస్ కాలువ కట్టపైనే నిర్మించడం మూలంగా మూగజీవాలు, అర్ధరాత్రి వాహనాలపై ప్రయాణాలు సాగించడం ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పాల్వంచ వెళ్లడానికి సులభంగా ఉంటుంది. ఈ రోడ్డు లేక కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోంది. ఇది చాలా ప్రయాణభారంగా మారింది.



### ప్రకటనలకే ఎమ్మెల్యే హామీ పరిమితమా..!?

గతంలో రేగళ్లలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ రహదారి పనులు మంజూరయ్యాయని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని తండా వాసులు ఆరోపిస్తున్నారు. హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. సూర్య తండా, దుదియా తండా, మనియా తండాలకు చెందిన దాదాపు వెయ్యి మంది ప్రజలు ఈ రహదారిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వైద్యం కోసం వెళ్లే రోగులు, రైతులు తమ వ్యవసాయ పనుల కోసం వెళ్లేవారంతా ఈ ఇరుకు మార్గం ద్వారానే ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### దత్తత తీసుకుని వదిలేసిన కేటిపిఎస్..

అదేవిధంగా గతంలో కేటిపిఎస్ ఈ తండాను దత్తత తీసుకున్నప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగలేదని గ్రామస్తులు చెబుతున్నారు. తండా అభివృద్ధి విషయంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేటిపిఎస్ ప్రాజెక్టుకు వెళ్లే కిన్నెరసాని కాలువ ప్రధానంగా ఈ ఊరి గుండా పోతుండడంతో కలెక్టర్, పివో వెరిఫికేషన్ చేసిన తర్వాత 2017లో గ్రామ సభ పెట్టి ఈ గ్రామాన్ని దత్తత తీసుకుందని గ్రామస్తులు వాపోతున్నారు. కేటిపిఎస్ యాజమాన్యం కేజువల్ వర్కర్లుగా 28మందిని తీసుకుంటామని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామని ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేటిపిఎస్‌కు కేవలం కూతవేటు దూరంలో ఉంటే ఈ గ్రామాన్ని పట్టించుకోలేదని పేర్కొన్నారు.

ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తండాకు సరైన రహదారి నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని దుదియా తండా వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే తమ సమస్యలను పరిష్కరించేందుకు ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

---

వేసవిలో కొబ్బరి నీళ్లు

# తాగడం మంచిదేనా?

నిపుణులు
ఏం చెబుతున్నారంటే..




వేసవికాలంలో ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి చల్లని పానియాలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతారు. ఇందులో కొబ్బరి నీళ్లు సహజంగా స్వచ్ఛమైనది.

పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, సోడియం అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి.

ఇందులోని పోషకాలు అధిక చెమట, అలసట, నీరసం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. వేసవికాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా ఉపయోగపడతాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీర అవసరాలు తీర్చడంతోపాటు జీర్ణక్రియ సరిగ్గా జరిగేలా చేస్తుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. కనుక వేసవిలో ద్రవాలతో పాటు ద్రవాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ముఖ్యం.

కొబ్బరినీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గడంతో పాటు శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుతాయి. ఇది సహజమైనది, ఇందులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వేసవికాలంలో ఎండలో ఎక్కువగా తిరిగిన తరువాత కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి అందుతుంది.




చెమట కారణంగా శరీరం ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. కొబ్బరి నీటిని తాగడం వల్ల పొటాషియం, సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం వంటి ఎలక్ట్రోలైట్స్ తిరిగి శరీరానికి అందుతాయి. శరీరంలో ద్రవసమతుల్యం పునరుద్ధరిస్తుంది.

అలాగే కండరాల నొప్పులు తగ్గుతాయి. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. అలసట, చర్మంపై రాషెస్, తలనొప్పి వంటి ఎండ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. శరీర సంరక్షణ ఉత్పత్తులకు బదులు కొబ్బరి నీటిని తాగడం మంచిది.



---

## మీ బెల్లీ ఫ్యాట్ కరిగించే
# ఈ'సూపర్ స్నాక్'?



**బరువు తగ్గడమంటే కేవలం ఆహారం మానేయడం కాదు, సరైన ఆహారాన్ని ఎంచుకోవడం. వేరుశనగలో ప్రోటీన్ పుష్కలంగా ఉన్నప్పటికీ, క్యాలరీల విషయంలో మఖానా ముందు వరుసలో ఉంటుంది. డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలు రాకుండా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మరి పోషకాహార నిపుణురాలు స్నేహ పరంజాపే విశ్లేషణ ప్రకారం.. మీ బెల్లీ ఫ్యాట్ కరిగించే ఆ 'సూపర్ స్నాక్' ఏది? అనే ఆసక్తికర విషయాలను తెలుసుకుందాం..**

**1. వేరుశనగ- శక్తికి నిధి:**
వేరుశనగలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి తిన్న తర్వాత ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి, తద్వారా పదేపదే తినాలనే కోరిక తగ్గుతుంది.

వేరుశనగలో క్యాలరీలు చాలా ఎక్కువ. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజుకు 5-6 గింజలు మాత్రమే తినాలి. అంతకంటే ఎక్కువ తింటే బరువు తగ్గకపోగా, పెరిగే ప్రమాదం ఉంది.

**2. మఖానా - బరువు తగ్గడానికి బెస్ట్ ఛాయిస్:**
మఖానాలో క్యాలరీలు, కొవ్వు చాలా తక్కువగా ఉంటాయి. బరువు తగ్గడానికి ఇది ఒక అద్భుతమైన ఆప్షన్.ఇందులో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది.



**నిపుణుల తుది తీర్పు:**
స్నేహ పరంజాపే ప్రకారం, మీరు వేగంగా బరువు తగ్గాలనుకుంటే మఖానా అత్యుత్తమ ఎంపిక. ఎందుకంటే తక్కువ క్యాలరీలతో ఎక్కువ పోషకాలను ఇది అందిస్తుంది. ఒకవేళ మీరు ఆకలిని నియంత్రించుకోవడానికి ప్రయత్నిస్తుంటే, మితంగా వేరుశనగలను కూడా తీసుకోవచ్చు.

**గుర్తుంచుకోవాల్సిన చిట్కాలు:**
మఖానా లేదా వేరుశనగలను నూనెలో వేయించకుండా,డ్రై రోస్ట్ చేసి తీసుకోవడం ఉత్తమం. ఏదైనా సరే అతిగా తీసుకోకుండా, మీ డైట్ లో సమతుల్యతను పాటించడం ముఖ్యం.



---





## వడ్డీ రేట్ల కోతపై నీలినీడలు..
# దిగొచ్చిన బంగారం, వెండి ధరలు



**ఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరల పైనా ప్రభావం చూపుతున్నాయి. యుద్ధం వల్ల అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్న నేపథ్యంలో ద్రవ్యోల్బణ భయాలు నెలకొన్నాయి. దీంతో ఇప్పటికిప్పుడు అమెరికా ఫెడ్ సహా కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీనికితోడు డాలర్ విలువ బలోపేతం కావడం కూడా బంగారం, వెండి గిరాకీ తగ్గడానికి కారణం. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గినప్పుడు బంగారం, వెండికి డిమాండ్ ఏర్పడి తద్వారా వీటి ధరలు పెరుగుతాయి. వడ్డీ రేట్లు అధికస్థాయిలో ఉన్నప్పుడు డిమాండ్ నెమ్మదిస్తుంది.

ఈ క్రమంలో అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 5002 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్సు వెండి ధర 79 డాలర్లుగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.38 వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు తగ్గుముఖం పట్టాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పది గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. వెండి కిలో రూ.2.58 లక్షలు పలుకుతోంది.

అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ కిలో వెండి ధర మే నెల డెలివరీ కాంట్రాక్టు రూ.4,232 క్షీణించి రూ.2,55,203 పలుకుతోంది. ఏప్రిల్ కాంట్రాక్టు 10 గ్రాముల బంగారం ధర 1.5 శాతం క్షీణించి రూ.1.56 లక్షలుగా ఉంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్, బ్యాంక్ ఆఫ్ జపాన్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, పీపుల్స్ బ్యాంక్ చైనా వంటివి ఈ వారంలో వేర్వేరుగా సమావేశమై వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోనున్నాయి. దీనిపై ట్రేడర్లు దృష్టిసారించే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. మార్చి నెలలో వడ్డీ రేట్ల కోత ఉండకపోవచ్చని ఇప్పటికే మార్కెట్ అంచనా వేస్తోంది.



## ఫోన్‌పేకు వార్ సెగ..
# ఐపీఓ సన్నాహాలకు తాత్కాలిక బ్రేక్

వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే పబ్లిక్ ఇష్యూకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇప్పటికే సెబీ నుంచి ఆమోదం పొందినా ఈ సంస్థ లిస్టింగ్ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితుల వల్ల నెలకొన్న మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ సీఈఓ సమీర్ నిగమ్ వెల్లడించారు. మార్కెట్లలో స్థిరత్వం వచ్చాక మళ్లీ లిస్టింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. త్వరలో పరిస్థితి సద్దుమణుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఫోన్‌పే డిజిటల్ పేమెంట్ యాప్ 2016లో లాంచ్ అయ్యింది. 2025 సెప్టెంబర్ 30 నాటికి 65 కోట్ల రిజిస్టర్డ్ యూజర్లు, 4.7 కోట్ల మర్చంట్లతో డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో మార్కెట్ లీడర్‌గా ఉంది. డిజిటల్ చెల్లింపులతో పాటు





ఇన్సూరెన్స్ అగ్రిగేటర్‌గానూ వ్యవహరిస్తోంది. స్టాక్‌బ్రోకింగ్ యాప్ షేర్‌మార్కెట్, గూగుల్‌కు ప్రత్యామ్నాయ వేదిక ఇండస్ యాప్ స్టోర్‌ను కలిగిఉంది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల్లో అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ.. ఐపీఓ ద్వారా రూ.10వేల కోట్లు పైనే సమీకరించాలని భావిస్తోంది. సెబీ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ పొందింది. ఈ తరుణంలో పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ఐపీఓకు బ్రేక్ పడింది.

ఒక్క ఫోన్‌పేనే కాదు.. మరికొన్ని ఐపీఓలు సైతం ఆలస్యం కానున్నాయి. ఇప్పటికే సుమారు 141 కంపెనీలు నియంత్రణ సంస్థల నుంచి అనుమతి పొంది లిస్టింగ్‌కు సిద్ధంగా ఉన్నాయి. ఆయా సంస్థలు సంయుక్తంగా రూ.1.64 లక్షల కోట్లు సమీకరించనున్నాయి. ఇందులో సుమారు 80 కంపెనీలకు పబ్లిక్ ఇష్యూను తీసుకురావడానికి 3 నుంచి 9 నెలల గడువు ఉంది. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో అవి ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.

# కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు..
## సెన్సెక్స్ 939 పాయింట్లు పైకి

**ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. ఓ వైపు భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి 1550 పాయింట్ల మేర పైకెగిసింది.**




నిఫ్టీ సైతం ఇంట్రాడే కనిష్ఠాల నుంచి 2 శాతం మేర పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, రిలయన్స్, ఎస్‌బీఐ వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. వరుస నష్టాల వేళ ఆయా స్టాక్స్ కనిష్ఠాలకు చేరడంతో ఇదే అదునుగా మదుపర్లు కొనుగోళ్లకు ఉత్సాహం చూపించారు.

సెన్సెక్స్ ఉదయం 74,415.79 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,563.92) నష్టాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో లాభనష్టాల మధ్య కదలాడిన సూచీ.. ఆఖరి గంటలో భారీగా లాభపడింది. ఇంట్రాడేలో 75,805.27 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 938.93 పాయింట్ల లాభంతో 75,502.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257.70 పాయింట్ల లాభంతో 23,408.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.42గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్ స్టాక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 104 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4980 డాలర్ల వద్ద ట్రేడయింది.

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చునీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రోటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# ఈసారి కూడా చెన్నై సూపర్‌కింగ్స్ ట్రోఫీ గెలవదు

## స్పోర్ట్స్

### భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు



ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీ ఇటీవలే ఘనంగా ముగిసింది. వరుసగా రెండోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఇప్పుడు మరోసారి క్రికెట్ అభిమానులను రంజింపజేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ సిద్ధమవుతుంది. ఈ ఐపీఎల్ 19వ సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నీ ప్రారంభం ముందే మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి కూడా కప్ గెలిచే సూచనలు లేవని వెల్లడించాడు. ఇంతకీ అతనెవరో తెలుసా? మార్చి 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. గత సీజన్‌లో విన్నర్‌గా నిలిచిన ఆర్సీబీ జట్టు మరోసారి తమ సత్తా చాటాలని కృషి చేస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నా ఈసారి కూడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరడం కష్టమని అభిప్రాయపడ్డాడు. అయితే ఈ క్రమంలో ఈసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆకాష్ చోప్రా వెల్లడించాడు. అయితే ఏ జట్టు ఈసారి విన్నర్‌గా నిలవబోతుందనే ప్రశ్నకు ఆకాష్ చోప్రా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. ఏ జట్టు గెలుస్తుందో తనకు తెలియదని అంటున్నారు. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ట్రోఫీ గెలుచుకోవచ్చని అన్నాడు. తన అభిప్రాయం అదే అని చెప్పుకొచ్చాడు. అయితే ఈ సీజన్‌లో సంజూ శాంసన్ అత్యధిక రన్స్ రాబట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకుంటాడని.. అలాగే జస్‌ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకుంటాడని ధీమా వ్యక్తం చేశాడు. 2025లో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో సీఎస్‌కే జట్టు పరమచెత్తగా ఆడింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10 ఓడిపోయి నిష్క్రమించిన మొదటి జట్టుగా నిలిచింది. అయితే ఈసారి జట్టులోకి సంజూ శాంసన్ రాకతో ఏమైనా స్పెషల్‌గా జరిగే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే ఈ సీజన్‌తో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ.. క్రికెట్‌కు పూర్తిగా రిటైర్మెంట్ ప్రకటించనున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.

## గేల్ ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు కొడతా

### రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ

క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే మార్మోగిపోతుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో అత్యంత పిన్న వయస్కుడిగా ఐపీఎల్ లోకి అడుగుపెట్టిన ఈ బీహార్ బుడ్డోడు, ఇప్పటికే తన విధ్వంసకర బ్యాటింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. తాజాగా బీసీసీఐ నిర్వహించిన నమన్ అవార్డ్స్ వేడుకలో వైభవ్ సూర్యవంశీ ఒక సంచలన ప్రకటన చేశాడు. ఐపీఎల్ లో 13 ఏళ్లుగా ఎవరికీ సాధ్యం కాని క్రిస్ గేల్ 175 పరుగుల రికార్డును తాను ఈ ఐపీఎల్ 2026 సీజన్ లో బద్ధలు కొడతానని ధీమా వ్యక్తం చేశాడు. గత ఏడాది ఐపీఎల్ 2025లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి అందరినీ ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ, అదే ఊపును 2026 అండర్-19 వరల్డ్ కప్ లోనూ కొనసాగించాడు. ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి భారత్ కు ఆరోసారి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే మ్యాజిక్ ను ఐపీఎల్ స్టేజ్ పై రిపీట్ చేయాలని వైభవ్ భావిస్తున్నాడు. ఆరు సిక్సర్లు కొట్టడం లేదా ఫాస్టెస్ట్ సెంచరీ చేయడం కంటే, గేల్ నెలకొల్పిన అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును అధిగమించడమే తన ప్రధాన లక్ష్యమని ఈ యువ సెన్సేషన్ స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ తన ఖాతాలో ఇప్పటికే అనేక అరుదైన రికార్డులను వేసుకున్నాడు. ఐపీఎల్ లో సెంచరీ బాదిన అతి పిన్న వయస్కుడిగా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ చేసిన యువకుడిగా అతను చరిత్ర సృష్టించాడు. 2013లో పూణే వారియర్స్ పై క్రిస్ గేల్ చిన్నస్వామి స్టేడియంలో చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయలేకపోయారు. కానీ, వైభవ్ క్రీజులో ఉంటే ఆ రికార్డు ప్రమాదంలో ఉన్నట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ లో వైభవ్ తన ఐపీఎల్ 2026 ప్రయాణాన్ని ప్రారంభించనున్నాడు.





## లివింగ్ స్టోన్ బెంచ్‌కే పరిమితం కానున్నాడా?

ఆడింది 13 సీజన్లు.. ఓ సారి ఛాంపియన్.. రెండు సార్లు రన్నరప్.. నాలుగు సార్లు ప్లే ఆఫ్స్.. ఇంకో మూడు సార్లు ఆరో స్థానం.. మరో మూడు సార్లు అట్టడుగు స్థానం.. ఐపీఎల్‌లోకి లేటుగా ఎంట్రీ ఇచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్థానమిది.! చూస్తుండగానే పాయింట్ల పట్టికలో పైకెళ్లడం.. చడీచప్పుడు లేకుండా ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లడం ఆరెంజ్ ఆర్మీకి వెన్నతో పెట్టిన విద్య.! జట్టును నడిపించేది ఎవరైనా పెర్ఫామెన్స్‌లో ఏమాత్రం తేడా ఉండదు.! టీమ్ బ్యాలెన్స్‌లో మార్పు కనిపించదు. రెండు వైపులా పదునున్న కత్తిలా ఇటు బ్యాటింగ్ అటు బౌలింగ్‌లో ఇరగదీసి ప్రత్యర్థి తలవంచడం సన్‌రైజర్స్ స్టైల్.. దాంతో ధనాధన్ లీగ్‌లో నిలకడకు మారుపేరుగా నిలిచిన సన్‌రైజర్స్.. నయా సీజన్‌లోనూ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. విధ్వంసకర బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ గతేడాది తీవ్రంగా నిరాశపర్చింది. మరీ ఈసారి ఆరెంజ్ ఆర్మీ తమ సత్తా చూపిస్తుందా? 10 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించుతుందా.. మరోసారి ఛాంపియన్‌గా నిలుస్తుందా?అనేది చూడాలి.! ఐపీఎల్ 2026 మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అయితే ఇందులో 9 మంది అనామక ఆటగాళ్లే కావడంతో ఆ జట్టు అభిమానులు కాస్త నిరాశకు గురయ్యారు. కానీ జట్టుకు బలహీనంగా మారిన బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డిలతో సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్ భీకరంగా ఉంది. ప్యాట్ కమిన్స్ సారథ్యం జట్టుకు కలిసొచ్చే అంశం. శివాంగ్ కుమార్, జీషన్ అన్సారీ, క్రెయిన్స్ ఫులెట్రాలతో స్పిన్ బలం కూడా ఉంది.ప్యాట్ కెప్టెన్సీ గాయంతో ఇబ్బంది పడటం. అతను పాల్గొనడటంపై సందేహాలు ఉండటం. టాపార్డర్ విఫలమైతే రాణించే బ్యాటర్ ఎవరా? అనేది తెలియకపోవడం. మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేయగల ప్రధాన పేసర్ ఎవరా? అనేది తెలియకపోవడం, గుర్తింపు పొందిన స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం ా=ఎ బలహీనతలుగా ఉన్నాయి.ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేయనుండగా.. ఇషాన్ కిషణ్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అనికేత్ వర్మ మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేయనున్నారు. పంజాబ్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ సలీల్ అరోరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించే ఛాన్స్ ఉంది. లేదంటే అనికేత్ వర్మకు బ్యాకప్‌గా ఉపయోగించుకోవచ్చు. భారీ సిక్సలు బాదడం అతని ప్రత్యేకత. రూ.13 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన లివింగ్ స్టోన్ బెంచ్‌కే పరిమితం కావచ్చు.అతని స్థానంలో నాలుగో ఓవర్‌సీస్ ప్లేయర్‌గా ఇషాన్ మలింగా, జాక్ ఎడ్వర్డ్స్‌లో ఒకరికి చోటు దక్కుతుంది. స్పిన్ ఆల్‌రౌండర్ శివాంగ్ కుమార్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు ఉన్నాయి. చైనామన్ బౌలర్ అయిన అతను కీలకం కానున్నాడు. పేసర్లుగా కమిన్స్, హర్షల్ పటేల్‌తో పాటు అనామక పేసర్ ప్రఫుల్ హింగేకు అవకాశం దక్కనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా) ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, శివాంగ్ కుమార్, హర్షల్ పటేల్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీ/క్రెయిన్స్ ఫులెట్రా, ప్రఫుల్ హింగే/జయదేవ్ ఉనాద్కత్, జాక్ ఎడ్వర్డ్స్/ఇషాన్ మలింగా/ లియామ్ లివింగ్ స్టోన్



## క్రికెట్‌ని వీడియో గేమ్‌లా ఆడుతున్నాడు

### వైభవ్ సూర్యవంశీపై సంజూ ఫన్నీ సెటైర్

తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్స్‌కి చుక్కలు చూపిస్తున్న వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల జరిగిన ఖ-19 ప్రపంచ కప్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో భారత్ కప్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపోతే తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజు శాంసన్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్ అరంగేట్రానికి ముందు రాహుల్ ద్రావిడ్‌తో జరిగిన సంభాషణను గుర్తు చేశాడు. మ్యాచ్‌కు ముందు రాహుల్ వైభవ్‌ని గదికి పిలిచి ఈరోజు నీ గేమ్ ప్లాన్ ఏంటి అని అడగగా.. "సర్.. ఏం ప్రత్యేక ప్లాన్ లేదు. నా ఆటనే ఆడతానని.. మొదటి బంతి నా జోన్‌లో వస్తే గాల్లోకి పంపేస్తానని చెప్పాడని.. చివరకు అదే చేసి చూపించాడన్నాడు. ఆ మాటలు చెప్పినట్టుగానే వైభవ్ గ్రౌండ్‌లో ఆడాడని.. అతను క్రికెట్ ఆడుతున్న విధానం "ఒక వీడియో గేమ్" లాగా ఉంటుందని సంజు శాంసన్ అన్నాడు.

## సంజూ శాంసన్ అత్యంత ప్రమాదకరమైన ఆటగాడు

### టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ 2026 ఀ20 ప్రపంచకప్‌లో టీమిండియాకు అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా ఓపెనర్ సంజూ శాంసన్‌ను అభివర్ణించారు. సంజూ శాంసన్ తనదైన రోజున పవర్ ప్లేలో ప్రత్యర్థి జట్ల నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలడని గంభీర్ అన్నాడు. ఇండియా మూడోసారి ఀ20 ప్రపంచకప్ నెగ్గడంలో సంజు కీలక పాత్ర పోషించాడని, అతని బ్యాట్ పవర్ పట్ల తమకు ఎప్పుడూ అనుమానం లేదని గంభీర్ ప్రశంసలు కురిపించాడు. తొలి ఆరు ఓవర్లలోనే జట్టుని గెలిపించే సత్తా సంజుకు ఉందని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వరల్డ్ కప్ తుది జట్టులో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నప్పటికీ, కేవలం కాంబినేషన్ మార్చడం కోసం కాకుండా జట్టులో మరింత దూకుడు పెంచేందుకే శాంసన్‌ను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గత ఏడాదిన్నర కాలంగా జట్టులో వీలైనంత దూకుడుగా ఆడాలనే సిద్ధాంతంతో ఉన్నామని గంభీర్ పేర్కొన్నారు. అందుకే ఆఫ్ స్పిన్నర్‌కు కౌంటర్ ఇచ్చేందుకు కాకుండా, టాప్ ఆర్డర్ పవర్ పెంచేందుకు, పవర్ ప్లేలో మరింత దూకుడుగా ఆడేందుకే సంజును ఓపెనర్‌గా దింపామన్నారు. ఒక్కొక్కసారి సంజు జోరు మొదలైతే, ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను నిలబెట్టగలడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సంజు మెరుపు బ్యాటింగ్ శైలిపై తమకు ఎలాంటి సందేహాలు లేవని, అతను ఏం చేయగలడో తమకు బాగా తెలుసని గంభీర్ తెలిపారు. టాప్ ఆర్డర్‌లో చెలరేగిపోయే మరో బ్యాటర్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నాకౌట్ సమయంలో శాంసన్‌ను తీసుకొచ్చామని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు ఢిల్లీలోని ఐసీసీ వార్షిక అవార్డుల వేడుక కార్యక్రమంలో గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి.

## ఆర్‌సీబీకి పెద్ద ఉపశమనం

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కు పెద్ద ఉపశమనం లభించింది. బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ స్టేడియంలోని భద్రత, సంసిద్ధత చర్యలను పరిశీలించి క్లీన్ చీట్ ఇచ్చింది. దాంతో కర్ణాటక ప్రభుత్వం మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతిచ్చింది. సోమవారం విధాన సౌధలో హోం మంత్రి జి పరమేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాంతో ఆర్‌సీబీ హోమ్ మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు ఆడనుంది. తన రెండో హోమ్ గ్రౌండ్‌గా రాయ్‌పుర్‌లోని షహీద్ వీర్ నారాయణ సింగ్ స్టేడియాన్ని ఎంచుకున్న ఆర్‌సీబీ.. అక్కడ రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది.ఐపీఎల్‌లో ఒక ప్లే ఆఫ్ మ్యాచ్, ఫైనల్ కూడా బెంగళూరులో నిర్వహించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గతేడాది ఆర్‌సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై సీరియస్ అయిన ప్రభుత్వం.. జస్టిస్ కున్హా సారథ్యంలోని కమిటీతో విచారణ జరిపించింది. ఆ కమిటీ సూచనల మేరకు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భద్రతా చర్యలు చేపట్టింది.

## ఇక ఐసీసీ ట్రోఫీలను దొంగతనం చేయాలా?

### తీవ్ర నిరాశలో మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్





పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకూ పతనం అవుతోంది. ఇటీవల టీ20 వరల్డ్?కప్?లో సెమీఫైనల్?కు చేరడంలో విఫలమైన పాక్, తాజాగా బంగ్లాదేశ్?తో వన్డే సిరీస్?ను కోల్పోయింది. దీంతో పాక్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో సిరీస్ ఓటమిపై పాక్? మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ సొంత జట్టుపైనే తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్ పూర్తిగా పతనం అవుతుందని, ఇది ఇలాగే కొనసాగితే నెదర్లాండ్స్?పైనా ఓటమి ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని విమర్శించాడు. కనీసం ద్వైపాక్షిక సిరీస్?లు నెగ్గకపోతే ఐసీసీ ట్రోఫీలు ఎలా గెలిచేదంటూ ఫైర్ అయ్యాడు. బంగ్లాతో పాక్? సిరీస్? కోల్పోయిన తర్వాత కమ్రాన్ అక్మల్ ఓ షో లో మాట్లాడుతూ తీవ్ర అసహనానికి గురయ్యాడు. 'పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకూ నాశనం అవుతోంది. వరుసగా సిరీస్?లు ఓడిపోతున్నాం. అయినప్పటికీ పాక్? క్రికెట్ బోర్డు లో మాత్రం ఎవరిపైనా వేటు పడకపోవడం విస్మయం కలిగిస్తోంది. పాకిస్థాన్ క్రికెట్ గురించి ఒక్కసారి ఆలోచించండి. మనం ఏ స్థాయికి దిగజారిపోయామో గమనించండి. పాక్?తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం దక్కితే, మనల్ని ఓడించి తాము కూడా 'టెస్ట్ హోదా' సాధించవచ్చని నెదర్లాండ్స్ జట్టు కూడా ఆలోచిస్తుందేమో. మన ఆటను ఒక కామెడీగా మార్చేశారు. ఎవరికి కూడా ఏమాత్రం పట్టింపు లేదు' 'రీసెంట్?గా బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో ఎలాంటి ప్రయోగాలు చేశారు? అది బ్యాటింగ్?కు అనుకూలించే పిచ్. అలాంటిది టాస్ నెగ్గితే బ్యాటింగ్ కాకుండా, బౌలింగ్ ఎందుకు తీసుకున్నారు? నిజానికి బంగ్లా 350ం స్కోర్ చేయాల్సింది. కానీ చివర్లో లిట్టన్ దాస్ నెమ్మదిగా ఆడడం వల్ల 290 వద్దే ఆగిపోయింది. ఇది సిరీస్?ను డిసైడ్ చేసే మ్యాచ్. ద్వైపాక్షిక సిరీస్?ల్లోనే విజయం సాధించలేనప్పుడు, ఐసీసీ ఈవెంట్ల కోసం ఎలాంటి ప్రణాళికలు రచిస్తున్నారు. కొంపదీసి ఐసీసీ ట్రోఫీని దొంగిలించాలని ప్లాన్స్ చేస్తున్నారా?' అని అక్మల్ ఫైర్ అయ్యాడు. కాగా, మూడు వన్డే సిరీస్? కోసం పాకిస్థాన్? రీసెంట్?గా బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లింది. ఈ సిరీస్?లో తొలి వన్డేలో ఆతిథ్య బంగ్లా నెగ్గగా, రెండో మ్యాచ్?లో పాకిస్థాన్ విజయం సాధించింది. దీంతో సిరీస్? 1-1తో సమం అయ్యింది. ఇక ఇరుజట్ల మధ్య సిరీస్ డిసైడర్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఇందులో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 290-5 స్కోర్ చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ ఓవర్లన్నీ ఆడి 279 పరుగులకు ఆలౌటైంది. సల్మాన్ అలీ అఘా (106) సెంచరీ వృథా అయ్యింది. దీంతో 2-1 తేడాతో బంగ్లా సిరీస్?ను పట్టేసింది.ఆదివారం పాక్ - బంగ్లా మధ్య జరిగిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయం కాంట్రవర్సీ అయ్యింది. పాక్? ఇన్నింగ్స్‌లో రిషాద్ హొస్సేన్ ఆఖరి ఓవర్ బౌలింగ్ చేశాడు. ఆ ఓవర్లో అయిదో బంతి లెగ్‌సైడ్ వెళ్లింది. ఆ సమయంలో షాహిన్ అఫ్రిది క్రీజులో ఉన్నాడు. అయితే అంపైర్ కుమార ధర్మసేన ఈ బంతిని వైడ్ బాల్‌గా ప్రకటించాడు. దీంతో వైడ్ బాల్ విషయంలో బంగ్లాదేశ్ రివ్యూ కోరలేదు. అందుకే ఎల్‌బీడబ్ల్యూకు అప్పీల్ చేస్తూ సమీక్ష కోరింది. రిప్లేలో బ్యాట్‌కు బంతి తాకినట్లు తేలింది. దీంతో అంపైర్ దాన్ని లీగల్ బంతిగా తేల్చాడు. దీంతో బంగ్లా రివ్యూ కోల్పోయింది. పాకిస్థాన్ ఆ మ్యాచ్‌లో నెగ్గాలంటే ఒక బంతికి 12 పరుగులు చేయాల్సిన దశలో చివరి బంతికి అఫ్రిది స్టంపౌంట్‌గా పెవిలియన్ చేరాడు. అయితే బంగ్లా తీసుకున్న ఈ రివ్యూ ఇప్పుడు కాంట్రవర్సీగా మారింది. స్క్రీన్?పై రిప్లే చూసిన తర్వాత బంగ్లా ప్లేయర్లు రివ్యూ కోరారని పాకిస్థాన్ ఆరోపిస్తుంది. ఈ మేరకు మ్యాచ్ అనంతరం పాక్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్ మ్యాచ్ రెఫరీ నీయాముర్ రషీద్‌కు దీనిపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# విశ్వేజి



## షుగర్,బీపీ కంట్రోల్ లో ఉంచాలంటే.. పరగడుపునే వీటిని తినాలంట!

మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ క్యాపిటల్ అని కూడా పిలుస్తుంటారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనదేశంలో షుగర్ లేదా డయాబెటిస్ వ్యాధితో బాధపడేవాళ్లు ఉన్నారు. వాస్తవానికి షుగర్ వ్యాధిని కంట్రోల్ చేయడానికి మెడిసిన్ ఉంది కానీ పూర్తిగా నయం చేసే మెడిసిన్ ఇప్పటిదాకా రాలేదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 83 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. అదే సమయంలో సుమారు 22 మిలియన్ల మంది అధిక రక్తపోటు సమస్యతో జీవిస్తున్నారు. ఒక వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిని క్రమం తప్పకుండా ఉంచుకోవడం చాలా అవసరం. ఈ రెండింటినీ బ్యాలెన్స్ గా ఉంచడానికి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి. ఎవరైనా వ్యక్తి రక్తంలో చక్కెర,రక్తపోటును నియంత్రించడంలో ఆహారాలు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ఫైబర్, కొవ్వు తీసిన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే సమతుల్య ఆహారం రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, ఇన్సులిన్ నిరోధకతను నిరోధిస్తుంది. అంతేకాకుండా ఉప్పు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన ఆహారాలు, పానీయాలను ఉదయాన్నే పరగడుపున తీసుకోవడం ద్వారా మధుమేహం, అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. నిపుణులు తెలిపిన ప్రకారం డయాబెటిస్, రక్తపోటు అదుపులో ఉండటానికి ఉదయం ఖాళీ కడుపుతో ఏమి తినాలో ఇక్కడ చూడండి. మెంతుల నీరు మెంతులు శరీర వేడిని తగ్గించడానికి సహాయపడే అద్భుతమైన పదార్థం. మెంతుల విత్తనాలు మధుమేహాన్ని నియంత్రించడానికి విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. అంతేకాకుండా ఈ మెంతుల విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర గ్రహించబడటాన్ని నెమ్మదిస్తుంది. మెంతుల విత్తనాలను రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పరగడుపున తీసుకోవాలి. టొమాటో, దానిమ్మ రసం టొమాటో, దానిమ్మ రెండింటిలోనూ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా టొమాటోలో లైకోపీన్ ఉంటుంది. ఇది కొవ్వు, రక్తపోటును తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. అదే సమయంలో దానిమ్మ శరీరంలో బ్లడ్ సర్కులేషన్ మెరుగుపరచడానికి, వాపును తగ్గించడానికి సహాయపడుతుంది. ఇలాంటి టొమాటో రసంతో దానిమ్మ రసం కలిపి ఉదయం పరగడుపున తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్, రక్తపోటు అదుపులో ఉంటాయి. %ూశీషవతీవస దీఎ% సమ్మర్ లో తాగాల్సిన జ్యూస్ ఇదే..దీని ప్రయోజనాలు తెలిస్తే అర నిమిషం ఆగరు! అవిసె గింజలు అవిసె గింజల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటివి అధికంగా ఉంటాయి. అవిసె గింజలను ఉదయం తీసుకోవడం చాలా మంచిది. ఈ గింజలు బ్లడ్ లో షుగర్ లెవల్, రక్తపోటును నియంత్రణలో ఉంచడంలో సహాయపడతాయి. అవిసె గింజల్లోని అధిక ఫైబర్ కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదింపజేయడం ద్వారా రక్తంలో చక్కెరను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇలాంటి అవిసె గింజలను మెత్తగా పొడి చేసి నీటిలో కలిపి ఉదయం నిద్రలేచిన వెంటనే పరగడుపున తాగితే..షుగర్, బీపీ అదుపులో ఉంటాయి. పసుపు కలిపిన నిమ్మరసం పసుపు అనేది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్న అద్భుతమైన సుగంధ ద్రవ్యం. పసుపు రక్తంలో చక్కెర,రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.

## రోజూ ఈ జ్యూస్ తాగండి..
# వంద ఆరోగ్య ప్రయోజనాలు పొందండి!





మనకు అనేక రకాల పండ్ల జ్యూస్ తెలుసు కానీ గోధుమ గడ్డి జ్యూస్ లో ఉన్న పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ పండ్ల జ్యూస్ లో కూడా లభించవు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా గోధుమ గడ్డి జ్యూస్ మన శరీరానికి ఎంతగా ఉపయోగపడుతుందో ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. రోగ నిరోధక వ్యవస్థను అభివృద్ధి పరచడానికి సహాయ పడే మిటమిన్లు ఉన్నాయి.. గోధుమ గడ్డి జ్యూస్ తో బోలెడు ఆరోగ్యం గోధుమ గడ్డి జ్యూస్ కోలాజెన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తూ యవ్వనంగా ఉండటానికి దోహదపడుతుంది. మొహం పై మొటిమలు రాకుండా పోరాడుతుంది. ఈ జ్యూస్ లో ఉన్న పోషకాలు జీర్ణ ఎంజైమ్ ల ఉత్పత్తిని మెరుగుపరుస్తూ ఆహారంలోని పోషకాలను శరీరానికి అందించడానికి ఉపయోగపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలిగిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. షుగర్ కు, చెడు కొలెస్ట్రాల్ కు చెక్ గోధుమగడ్డి జ్యూస్ యొక్క అతి ముఖ్యమైన ప్రయోజనాలలో రక్తంలో షుగర్ ని తగ్గించడానికి దోహదపడుతుంది. మధుమేహం ఉన్నవారికి ఉపయోగంగా ఉంటుంది. గోధుమ గడ్డి జ్యూస్ ని క్రమం తప్పకుండా తీసుకోవడం వలన ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని పూర్తిగా కరిగిస్తుంది.గుండె సంబంధిత వ్యాధులను గోధుమ గడ్డి జ్యూస్ తో చెక్ పెట్టొచ్చు. క్రమం తప్పకుండా జ్యూస్ తాగినట్లయితే కొలెస్ట్రాల్ ను కొంత కంట్రోల్ చేసుకునే గోధుమ గడ్డి జ్యూస్ పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తికి గోధుమ గడ్డి జ్యూస్ పని వలన బాగా ఒత్తిడికి గురయ్యే వారికి ఒత్తిడిని తగ్గించడానికి ఈ జ్యూస్ ఒక మెడిసిన్ లాగా పని చేస్తుంది. రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడంతో అంటువ్యాధులు కానీ ఏ ఇతర వ్యాధులు సోకకుండా ఈ జ్యూస్ మన శరీరంలో నిరంతరం పోరాడుతుంది. నెలసరి సమయాల్లో మహిళలకు అధిక రుతుస్రావం సమస్యను తగ్గించటానికి గోధుమ గడ్డి జ్యూస్ ఉపశమనం కలిగిస్తుంది. గోధుమ గడ్డిని ఇంట్లోనే పెంచుకోండిలా చిన్న చిన్న మట్టి పాత్రలు లేదా ఖాళీ డబ్బాలలో చెక్కపొట్టు, వరిపొట్టు ,ఎర్రమట్టి మూడు కలిపి ఒక పాత్రలో వేసి కలిపిన మిశ్రమం పైన గోధుమలు చల్లి మట్టి వేసి, మట్టి తడిసేంతవరకు వాటర్ పోసి ఉదయాన్నే పాత్రలను సూర్యరశ్మికి పెట్టి మధ్యాహ్నం నుండి కొద్దిగా చల్లటి ప్రాంతంలో పెట్టుకున్నట్లైతే 15 రోజుల నుండి 20 రోజుల ప్రాంతంలో గోధుమ గడ్డి జ్యూస్ చేసుకోవడానికి అనువుగా పెరుగుతుంది. తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి! గోధుమ గడ్డి జ్యూస్ చేసుకోండిలా ఈ సమయంలో పెరిగిన గడ్డిని కాండం వరకు కోసుకొని గడ్డిని చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కట్ చేసిన గడ్డిని మిక్సీ గిన్నెలో వేసి గడ్డి తో పాటు కొద్దిగా వాటర్ కలిపి జ్యూస్ చేసుకొని వాటర్ కలిపిన జ్యూస్ లో పొడి పిప్పిని తీసివేసి ఆ విధంగా రోజు గోధుమ గడ్డి జ్యూస్ తీసుకోవడం వల్ల ఇంకా మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి..అయితే రోజు జ్యూస్ తాగాలి అనుకునేవారు రెండు మూడు పాత్రలో గోధుమ గడ్డిని పెంచుకున్నట్లయితే గడ్డి లేతగా ఉన్నప్పుడే ముదిరిపోక ముందే గడ్డి కోసుకొని జ్యూస్ చేసుకుంటే బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయి.

# కూల్ డ్రింక్స్‌తో నోటి క్యాన్సర్ ముప్పు..

## తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. కానీ నేటి ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా యువతరం కూల్ డ్రింక్స్, స్వీట్ డ్రింక్స్ అంటూ తీపి పానీయాలకు బానిసలవుతున్నారు. వీటివల్ల కలిగే అనర్థాల గురించి తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజుకు ఒక్క తీపి పానీయం తాగే మహిళలకు నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఐదు రెట్లు ఎక్కువ అని తేలింది! నోటి కుహరంలో ఏర్పడే క్యాన్సర్ మహిళల్లో వేగంగా పెరుగుతోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా పొగత్రాగని, మద్యం సేవించని యువతుల్లో ఈ క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడం వైద్య నిపుణులను సైతం ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని పరిశోధకులు చెబుతున్నారు. జమా ఓటోలారిన్జాలజీ–హెడ్ అండ్ నెక్ సర్జరీ జర్నల్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనం ప్రకారం, తీపి పానీయాలకు పెద్దపేగు , జీర్ణశయాంతర క్యాన్సర్‌లతో సంబంధం ఉందని తెలిపింది. కానీ, తల, మెదడు క్యాన్సర్‌లతో వాటి సంబంధంపై ఇప్పటివరకు పెద్దగా పరిశోధనలు జరగలేదు. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం చేసిన ఈ అధ్యయనం ఎన్నో ఆసక్తికర విషయాలను వెల్లడించింది. అయితే "నోటి కుహర క్యాన్సర్.. రొమ్ము , పెద్దపేగు క్యాన్సర్ కంటే తక్కువ . ప్రతి సంవత్సరం 100,000 మందికి 4-4.3 కేసులు నమోదవుతున్నాయి. అయితే, పొగత్రాగని, మద్యం సేవించని మహిళల్లో నోటి కుహర క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది" అని అధ్యయన ప్రధాన రచయిత , వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ యొక్క ఓటోలారిన్జాలజీ హెడ్ అండ్ నెక్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రిటనీ బార్బర్ పేర్కొన్నారు. %ూశీషవతీవస దీఎ% తీపి పదార్థాలు నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. ఊబకాయం అనేక రకాల క్యాన్సర్లకు ముఖ్యంగా నోటి క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, తీపి పానీయాలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో మంట, డయాబెటిస్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇవి కూడా క్యాన్సర్‌కు కారణమయ్యేవే అని చెబుతున్నారు. నోటి క్యాన్సర్ అంటే ఏమిటి? నోటి క్యాన్సర్ మీ నోటి లోపల ఏర్పడుతుంది. ఇది పెదవులు, చిగుళ్ళు, నాలుక, బుగ్గలు, నోటి పైకప్పు లేదా నోటి దిగువ భాగంలో ఎక్కడైనా సంభవించవచ్చు. సాధారణంగా నోటిలో వచ్చే సమస్యల్లాగే ఇది కూడా మొదలవుతుంది. తెల్లటి మచ్చలు లేదా రక్తస్రావం అయ్యే పుండ్లు వంటివి కనిపిస్తాయి. కానీ సాధారణ సమస్యలకు, క్యాన్సర్‌కు మధ్య తేడా ఏమిటంటే, ఈ మార్పులు రెండు వారాల్లో తగ్గవు. చికిత్స చేయకుండా వదిలేస్తే, నోటి క్యాన్సర్ మీ నోరు , గొంతు నుండి తల , మెడలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నోటి కుహర క్యాన్సర్ నిర్ధారణ అయిన ఐదేళ్ల తర్వాత 63 శాతం మంది మాత్రమే జీవించి ఉన్నారు. అందుకే, నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. నోటి క్యాన్సర్ సంకేతాలు, లక్షణాలు: నోటి క్యాన్సర్‌కు సంబంధించిన అనేక సంకేతాలు , లక్షణాలు సాధారణ సమస్యలు లేదా నోటిలో వచ్చే మార్పులుగా పొరబడే అవకాశం ఉంది. పెదవిపై లేదా నోటి లోపల పుండ్లు సులభంగా రక్తస్రావం అవుతాయి, రెండు వారాల్లో నయం కావు. నోటిలో కారణం లేకుండా రక్తస్రావం అవడం. ముఖం , మెడపై లేదా నోటిలో తిమ్మిరి, నొప్పి లేదా సున్నితత్వం కనిపించడం. నమలడం లేదా మింగడం, మాట్లాడటం లేదా దవడ లేదా నాలుకను కదిలించడంలో ఇబ్బంది. కారణం లేకుండా బరువు తగ్గడం. దీర్ఘకాలిక దుర్వాసన రావడం వంటి లక్షణాలు కన్పించవచ్చు. కాబట్టి, వీటిని తేలికగా తీసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. అనారోగ్యాల పాలు చేస్తున్న తీపి పానీయాలు తాగడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. నోటిలో ఎలాంటి మార్పులు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించండి. ముందు జాగ్రత్తలు తీసుకుంటే, నోటి క్యాన్సర్ ముప్పును నివారించవచ్చు.

# మార్కెట్

## సొంత టెలికాం టెక్నాలజీ ఉన్న టాప్-5 దేశాల్లో భారత్ ఒకటి
### కేంద్రమంత్రి సింధియా



సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్ చేరిందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. భారత్ కన్నా ముందు చైనా, ఫిన్లాండ్, స్వీడన్, దక్షిణా కొరియా మాత్రమే ఈ టెక్నాలజీ ఉందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టెలికాం కంపెనీలు విలీనవుతున్నాయన్నారు. భారత్‌లో నాలుగు కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ కస్టమర్స్ ఉండగా.. నేడు ఈ సంఖ్య 1.2 మిలియన్లకుపైగా పెరిగిందన్నారు. అప్పుడు 25కోట్ల మంది ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయ్యారని.. ప్రస్తుతం 97కోట్ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నట్లు తెలిపారు. 2014లో ఆరు కోట్ల మందికి బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ ఉందని.. ఆ సంఖ్య నేడు 94 కోట్లకు చేరుకుందని.. ఇది అమెరికా మొత్తం జనాభా కంటే ఎక్కువ అని తెలిపారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేస్తోందని.. వీటిని 5జీగా మారుస్తామని మంత్రి చెప్పారు. ఈ పని జూన్ నాటికి పూర్తవుతుందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద జరుగుతోందన్నారు. ప్రభుత్వం డైరెక్ట్-టు-డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా చెప్పారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు. అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు. ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకోవడమే కాకుండా.. ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపించాయన్నారు. ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రెండు కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చామని సింధియా చెప్పారు. ఇందులో ఒకటి రిలయన్స్, మరొకటి భారతీ ఎయిర్‌టెల్‌కు జారీ చేసినట్లు వివరించారు.

# భారత్‌లో ఆస్టర్ ఎస్‌యూవీని లాంచ్ చేసిన ఎంజీ మోటార్స్..

## ఫీచర్స్, ధర వివరాలు ఇవే..!




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తొలిసారిగా ఆస్టర్ యూఎస్‌వీని భారత్ మార్కెట్‌లో లాంచ్ చేసింది. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉండడం విశేషం. ఏఐ టెక్నాలజీ ఉన్న తొలి ఎస్‌యూవీ ఇదే కావడం విశేషం. ఈ ఎస్‌యూవీ దాదాపు రూ.10లక్షలు (ఎక్స్‌షోరూం) ప్రారంభ ధరకే అందుబాటులో ఉంటుంది. ఈ యూఎస్‌వీకి 'బ్లాక్‌బస్టర్ ఎస్‌యూవీ'గా పేరు పెట్టింది. ఈ వెర్షన్‌లో వాహనం ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. తద్వారా మరిన్ని ప్రీమియం ఫీచర్లను సరసమైన ధరకు అందుబాటులో ఉండొచ్చు. ఈ సారి కంపెనీ 1.3-లీటర్ టర్బోచార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌ను తొలగించింది. ఇప్పుడు ఎంజీ ఆస్టర్ 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో రానున్నది. ఈ ఇంజిన్ 109 బీహెచ్‌పీ పవర్, 144 ఎన్‌ఎం టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్‌తో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, లేదంటే.. 8 స్పీడ్ సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో లభించనున్నది. 2025 ఆస్టర్ రూ.13 లక్షల (ఎక్స్-షోరూమ్) కంటే తక్కువ ప్రారంభ ధరకు పనోరమిక్ సన్‌రూఫ్‌ను అందించే ఏకైక ఎస్‌యూవీ అని ఎంజీ పేర్కొంది. ఇది షైన్ వేరియంట్‌లో అందుబాటులో ఉంది. దాంతో పాటు ఇప్పుడు సెలెక్ట్ వేరియంట్‌కు ఆరు ఎయిర్‌బ్యాగులు, ఐవరీ లెదర్ సీట్లతో రానుంది. ఇది మరింత సురక్షితంగా, ఆకర్షణీయంగా మారుస్తుంది. ఈ ఎస్‌యూవీకి అనేక ప్రీమియం, అధునాతన ఫీచర్లు జోడించింది. ముందు వరుసలో వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, ఆటో-డిమ్మింగ్ ఐఆర్‌వీఎం వంటివి డ్రైవింగ్‌ను మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మారుస్తాయి. దాంతో పాటు ఇది కొత్త ఐ స్మార్ట్ 2.0 సిస్టమ్‌తో వస్తుంది. ఇది అధునాతన వినియోగదారు ఇంటర్‌ఫేస్, 80 కంటే ఎక్కువ కనెక్ట్ ఫీచర్స్‌తో వస్తుంది. స్పెషల్ ఫీచర్లలో జియో వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్‌తో రానుంది. డిజిటల్ కీ యాక్టివిటీతో కలిపిన యాంటీ-థెఫ్ట్ ఫీచర్ నెట్‌వర్క్ కనెక్షన్ లేకుండానే సేఫ్టీని అందిస్తుంది. అలాగే, ఇది వెదర్, క్రికెట్ అప్‌డేట్స్, కాలిక్యులేటర్, సమయం, తేదీ, రోజువారీ సమాచారం, రాశిఫలాలు, డిక్షనరీ, వార్తలు, నాలెడ్జ్ కోసం వాయిస్ కమాండ్స్ సైతం అందిస్తుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సేల్స్ అండ్ ఆపరేషన్స్ డైరెక్టర్ రాకేశ్ సేన్ మాట్లాడుతూ.. ఎంజీ ఆస్టర్ ప్రస్తుతం కొత్త విశ్వాసంతో మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. కేవలం కారు మాత్రమే కాకుండా గొప్ప డ్రైవింగ్ అనుభవం కోరుకునే వారికి సరైన ఎస్‌యూవీ అని తెలిపారు. ఎంజీ మోటార్ ఇండియా వందకుపైగా దేశాల్లో ఉనికిలో ఉండగా.. గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ అయిన ఎస్ఏఐసీ మోటార్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక జాయింట్ వెంచర్. ఈ జాయింట్ వెంచర్‌ని 2023లో స్థాపించారు.

# ఆంధ్రప్రదేశ్

## శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు

### యాగప్రవేశంతో ప్రారంభం

నంద్యాల : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు. తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం

### నివాళి అర్పించిన మంత్రి లోకేశ్

అమరావతి,మార్చి16 : అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్ఘ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలిసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

### దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి

### ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు

టెహ్రాన్,ఫిబ్రవరి 16 : ఇరాన్ తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడుల ను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్ జారీచేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

## పరీక్ష హాలులో పాము ప్రత్యక్షం

### కంగారుతో విద్యార్థుల పరుగు

కడప,మార్చి16 : కడప జిల్లా బి.కోడూరులోని పదో తరగతి పరీక్ష కేంద్రంలోకి పాము రావడం కలకలం రేపింది. పామును చూసిన విద్యార్థులు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. వెంటనే అక్కడి సిబ్బంది పామును చంపి బయటపడేయడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఉదయమే పరీక్షకు హాజరైన విద్యార్థులు తమకు కేటాయించిన రూమ్‌లోకి ఎంటర్ అయ్యారు. అక్కడ లోపల ఉన్న పామును చూసి అరుస్తూ విద్యార్థులు బయటకు పరుగులు తీసారు. విషయం తెలిసిన అధికారులు వెంటనే పామును పట్టుకునే ప్రయత్నం చేశారు. పామును పట్టుకుని తరలించడంతో ఊపిరి పీల్చుకున్నారు. చివరకు ప్రశాంతంగా పరీక్షహాల్లోకి ఎంటర్ అయ్యారు.

# దడపుట్టిస్తున్న పెద్దపులి సంచారం

### 17 రోజులుగా శ్రమిస్తున్న అటవీ అధికారులు



కాకినాడ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 17 రోజులుగా పెద్దపులి సంచారం అక్కడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. పులిని పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక బృందాల ప్రయత్నాలు కొనసాగుతున్నా ఇప్పటివరకు ఫలితం లేదు. ఆదివారం రాత్రి శంఖవరం మండలం మండపం వద్ద పోలం బూరయ్య అనే రైతు గేదె దూడపై పులి దాడి చేసింది. ప్రస్తుతం శంఖవరం మండలం, జి.కొత్తపల్లి సమీపంలో పెద్దపులి, ప్రత్తిపాడు లేదా రౌతులపూడి మండలాల వైపు పులి ప్రయాణించే అవకాశముందని, మూడు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరికలు జారీ చేసింది. కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. గత 16 రోజులుగా పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజల్లో భయందోళనలు సృష్టిస్తున్న ఈ పులి ప్రస్తుతం శంఖవరం మండలంలోని ఉరకొండ పరిసరాల్లో కనిపించినట్లు సమాచారం. అటవీశాఖ అధికారులు పులిని పట్టుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఇప్పటి వరకు అవి ఫలించలేదు. ఈ పరిస్థితి అధికారులకు పెను సవాల్‌గా మారింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అటవీశాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా పర్యవేక్షణ చేపట్టి పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. 16 రోజులుగా ఈ పెద్దపులి పలు గ్రామాల్లో సంచరిస్తోంది. మొదట అడవులకు సమీపంలోని గ్రామాల్లో కనిపించిన పులి, క్రమంగా మానవ నివాసాల దగ్గరకు రావడం ప్రజల్లో భయాందోళనలకు కారణమైంది. గ్రామస్థులు రాత్రి సమయంలో బయటకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. కొంతమంది రైతులు తమ వ్యవసాయ పనులను వాయిదా వేసుకున్నారు. పశువులను బయట మేపేందుకు కూడా భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. అటవీశాఖ అధికారులు మొదటి రోజు నుంచే పులిని గుర్తించేందుకు, దాని కదలికలను గుర్తించేందుకు ప్రయత్నాలు చేశారు. పులి అడుగుల ముద్రలు, కెమెరా ట్రాప్‌లు, స్థానికుల సమాచారం ఆధారంగా దాని సంచారాన్ని గమనిస్తున్నారు. అయినప్పటికీ పులి అధికారుల నుంచి తప్పించుకుంటోంది. ప్రస్తుతం ఈ పులి శంఖవరం మండలంలోని ఉరకొండ ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారం. ఇది అడవులతో కూడిన కొండ ప్రాంతం కావడంతో పులికి దాక్కునేందుకు అనుకూలంగా ఉంది. అదే సమయంలో ఈ ప్రాంతానికి సమీపంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు ఉండటం అధికారులను మరింత అప్రమత్తం చేసింది. ఉరకొండ సమీపంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీవో, ఐసీడీఎస్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, విద్యుత్ శాఖ కార్యాలయాల వంటి ప్రభుత్వ విభాగాలు ఉన్నాయి. అదేవిధంగా ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూర్బా పాఠశాల, కళాశాలలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. అందువల్ల విద్యార్థులు, ఉద్యోగుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ట్రాంక్విలైజర్ గన్స్‌తో కూడిన సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. పులి తరచూ సంచరిస్తున్న ప్రాంతాల్లో కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు. పులి అడుగుల జాడలను పరిశీలిస్తూ దాని కదలికలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే పులిని పట్టుకునేందుకు బోన్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయితే పులి చాకచక్యంగా ఉండటంతో ఇప్పటి వరకు ఆ ప్రయత్నాలు ఫలించలేదు. కొన్నిసార్లు పులి కనిపించినట్లు సమాచారం వచ్చిన వెంటనే అధికారులు అక్కడికి చేరుకునే సరికి అది మరో ప్రాంతానికి వెళ్లిపోతుంది. ప్రస్తుతం పులి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు, అది రౌతులపూడి మండలంలోకి వెళ్లే అవకాశం ఉందా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఉరకొండ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే అడవి మార్గాలు ఉన్నందున అటువైపు కూడా దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో రౌతులపూడి మండలంలోని గ్రామాల్లో కూడా అప్రమత్తత చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగం సూచించింది. గ్రామాల్లో మైకుల్లో ప్రకటనలు చేయిస్తూ ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# కడియం మహిళ హత్యాచారం కేసు

### నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగారం

### రాజమండ్రి కోర్టు సంచలన తీర్పు

రాజమండ్రి,మార్చి16 : సంచలనం సృష్టించిన తూర్పుగోదావరి జిల్లాలోని కడియం నర్సరీలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో.. కోర్టు కీలక తీర్పు వెలువరించింది .. కడియం మండలంలో జరిగిన నర్సరీ మహిళపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితులైన నలుగురు యువకులకు మరణం వరకూ జీవిత ఖైదు విధిస్తూ రాజమండ్రి కోర్టు తీర్పు వెల్లడించింది. కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన 43 ఏళ్ల వివాహిత రౌతు కస్తూరి స్థానిక నర్సరీలో పని చేసేది. 2024 అక్టోబర్ 15న ఆమె నర్సరీ పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసినప్పటికీ ఆమె మొబైల్ స్విచ్ ఆఫ్‌గా వచ్చింది. దీంతో వారు చుట్టుపక్కల వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. తరువాత అక్టోబర్ 16న కస్తూరి భర్త కడియం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో అక్టోబర్ 17న చొప్పల్ల లాకుల వద్ద కాలువలో కస్తూరి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై పోలీసులు మరింత లోతుగా విచారణ చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, నర్సరీలో మద్యం సేవిస్తున్న నలుగురు యువకులు పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న కస్తూరిని అడ్డగించారు. ఆమె కాళ్లు చేతులు కట్టి నర్సరీ మొక్కల మధ్యకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారం చేశారు. అనంతరం ఆమెను హత్య చేసి సమీపంలోని ప్రధాన పంటకాలువలో పడేశారు. అయితే, ఈ కేసులో బుర్రిలంక గ్రామానికి చెందిన దేవర యేసు (21), వెలుబుడి ప్రవీణ్ (21), లోకిన జయప్రసాద్ (19), అలాగే పొట్టిలంక గ్రామానికి చెందిన దాసరి సురేష్ (22) అనే నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. కేసును ఫాస్ట్ ట్రాక్‌గా విచారించిన రాజమండ్రి నాలుగవ అదనపు జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి నిందితుల నేరం రుజువైన నేపథ్యంలో నలుగురికి మరణం వరకూ జీవిత ఖైదు శిక్ష విధించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ మహిళలపై జరిగే దారుణ నేరాలపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్‌గా పరిగణించి కేవలం 11 నెలల్లోనే విచారణ పూర్తి చేశామని చెప్పారు. మొత్తం 14 నెలల్లోనే నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితులపై ఉన్న ఆధారాలు, పోలీసుల దర్యాప్తు నివేదికలను పరిశీలించిన అనంతరం ఈ సంచలన తీర్పును ప్రకటించారు. నిందితులు అందరూ 19 ఏళ్ల నుంచి 26 సంవత్సరాల మధ్య యువకులని పోలీసులు తెలిపారు. మహిళ ప్రతిరోజు మాదిరిగానే నర్సరీ పనులకు వెళ్లిన సమయంలో నిందితులు ఆమెపై దాడి చేసి గ్యాంగ్‌రేప్‌నకు పాల్పడ్డారు. అనంతరం తమ నేరాన్ని దాచేందుకు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మహిళల భద్రతపై కూడా పెద్ద చర్చ జరిగింది. ఈ ఘటనపై మీడియాతో మాట్లాడిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కేసు వివరాలను వెల్లడించారు. బాధిత మహిళ అక్టోబర్ 15వ తేదీన కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. బాధిత మహిళ చివరిసారిగా ఎక్కడ కనిపించిందో, ఎవరిని కలిసిందనే వివరాలను సేకరించామని అన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఇటీవల రాజమండ్రి జిల్లాలో పోక్సో కేసులు తగ్గాయని తెలిపారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ పెంచడం వల్ల ఈ కేసులు తగ్గుతున్నాయని వివరించారు

## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు ఉన్నాయి

### వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి16 : వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉందని తెలిపింది. హర్మూజ్ దగ్గర భారత నౌకలన్నీ క్షేమంగానే ఉన్నాయని, శివాలిక్ నౌకలో 48 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉందని కేంద్రం వెల్లడించింది. కాగా, ఖతార్ నుండి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన 'శివాలిక్' నౌక సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు మెల్లమెల్లగా మూతపడుతున్నాయి. హాస్టల్స్ మెనూను పూర్తిగా మార్చేశాయి. కేవలం ఒక కర్రీతో సరిపెడుతున్నాయి. గ్యాస్ కొరత కారణంగా పలు దేవాలయాలు తాత్కాలికంగా ప్రసాదం తయారీని నిలిపివేశాయి. సీఎన్‌జీ బంకుల్లోనూ గ్యాస్ నిల్వలు అడుగంటుతున్నాయి. దీని కారణంగా గ్యాస్‌తో నడిచే వందలాది ఆటోలు నిలిచిపోతున్నాయి. డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు కూడా కష్టాలు తప్పటం లేదు. బుకింగ్, డెలివరీ విషయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు గంటల తరబడి క్యూలో వేచి ఉంటున్నారు. యుద్ధ పరిస్థితులకు తోడు.. పండుగ సమయం కావటంతో గ్యాస్ సిలిండర్లకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి సిలిండర్ తీసుకుంటున్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

### నివాళి అర్పించిన హోంమంత్రి అనిత

అనకాపల్లి,మార్చి16 : మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అనిత మాట్లాడుతూ.. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు.

## అమరజీవి విగ్రహంపైనా విమర్శలా

### దోపిడీ న ఏతలకు త్యాగాలు ఎలా రుచిస్తాయి

### వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి నిమ్మల

అమరావతి,మార్చి16 : అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు అత్యంత దుర్మార్గమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. కేవలం దోపిడీలు, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలు, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. సోమవారం అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనపై, ఆయన వ్యక్తిత్వంపై నిమ్మల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ద్రోహం, ఎవరికీ సాయం చేయకూడదనేది జగన్ డీఎన్ఏలోనే ఉంది. సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేసిన చరిత్ర ఆయనది. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.14 లక్షల కోట్ల అప్పులు చేసి, ఏపీ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చారు. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారు. ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో జగన్ సమాధానం చెప్పాలి. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తే.. జగన్ అధికారం కోసం ఆస్తులను, వ్యవస్థను దోచుకున్నారు. త్యాగధనుల విగ్రహాలపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ప్రజల సొమ్మును రక్షిస్తాం' అని అన్నారు.

## జూన్ కోటా శ్రీవారి ఆర్జిత సేవలు

### 18న ఆన్‌లైన్‌లో విడుదల

తిరుమల,మార్చి16 : భక్తుల సౌకర్యార్థం జూన్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ టికెట్లకు ఎలక్ట్రానిక్ డిప్‌లో పేర్ల నమోదు ఈ నెల 18న ఉదయం 10 గంటలకు తితిదే వెబ్‌సైట్‌లో ప్రారంభం కానుంది. ఈ టికెట్లకు ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం డిప్‌లో ఎంపిక చేస్తారు. డిప్‌లో ఈ-టికెట్లు పొందిన వారు మార్చి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24 ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. భక్తులు టిటిడి అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

### అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

### నలుగురికి స్వల్ప గాయాలు

నంద్యాల,మార్చి16 : మండలంలోని ముత్తలూరు గ్రామ మెట్ట సమీపంలో కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు. ఆదివారం రాత్రి అహోబిలం వైపు నుంచి ఆళ్లగడ్డ కు వస్తున్న కారు ముత్తలూరు మెట్ట మలుపు దగ్గర అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది.



## ఆస్కార్‌లో మెరిసిన ఈషా అంబానీ

సినీ రంగ ప్రతిష్టాత్మక వేడుక 'ఆస్కార్ 2026' అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ఈషా అంబానీ ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషా అంబానీ అకాడమి మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్లు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతో పాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదే తొలిసారి. ఆ మధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే

# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్




## ఆస్కార్‌లు పండించిన మూవీ
## ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమి అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.







## బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'.. మాతృభూమిగా మార్పు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.








## అట్టహాసంగా ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్

### ప్రత్యేకమైన టీ షర్ట్‌తో హరీష్ శకర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక అభిమానుల మధ్య సందడిగా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో సినిమా విశేషాలతో పాటు దర్శకుడు హరీష్ శంకర్ ధరించిన ఒక ప్రత్యేకమైన షర్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. హరీష్ శంకర్ ధరించిన నల్లటి షర్ట్ కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, పవన్ కళ్యాణ్‌పై ఆయనకున్న అభిమానాన్ని ప్రతిబింబించింది. ఆ షర్ట్‌పై పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన ఐకానిక్ మేనరిజమ్స్‌తో పాటు 'గబ్బర్ సింగ్', 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలకు సంబంధించిన మాస్ పోస్టర్లు కళాత్మకంగా ముద్రించబడ్డాయి. ముఖ్యంగా షర్ట్ వెనుక భాగంలో పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు ఆయన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులను గుర్తు చేసే గ్రాఫిక్స్ ఉండటం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన షర్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందిస్తున్నారు. హరీష్ శంకర్ తన స్టైల్‌తో పవర్ స్టార్ మాస్ మేనియాను కొత్తగా చూపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ షర్ట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఈ వేడుకలో తనదైన సింప్లిసిటీతో అభిమానుల మనసు గెలుచుకున్నారు. భారీ అంచనాలు ఉన్న సినిమా కార్యక్రమం అయినప్పటికీ, ఆయన చాలా సాధారణంగా వైట్ కుర్తా ధరించి ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా అభిమానులపై ఆయన చూపించే ఆత్మీయత మరోసారి అందరినీ ఆకట్టుకుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.


# ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అరుదైన సంఘటన

### ఆస్కార్ అవార్డును సమానంగా గెలుచుకున్న రెండు సినిమాలు

అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ చోటు చేసుకుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఒకే విభాగంలో రెండు సినిమాలు సమానంగా నిలిచి ఆస్కార్ అవార్డును గెలుచుకున్నాయి. దీంతో డాల్బీ థియేటర్‌లో జరిగిన వేడుకలో ఈ సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం' కేటగిరీలో 'ది సింగర్స్' మరియు 'టు పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా' చిత్రాలు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ అవార్డును ప్రకటించడానికి ప్రజెంటర్ కుమాయిల్ నంజియాని స్టేజ్‌పైకి వచ్చారు. అయితే ఎన్వలప్ తెరిచిన తర్వాత కొద్దిసేపు ఏమీ చెప్పకుండా ఉండడంతో అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోయారు. కొద్దిసేపటి తర్వాత ఆయన ఈ కేటగిరీ టై అయిందని, ఇద్దరు విజేతలు అవార్డును గెలుచుకున్నారని ప్రకటించారు. దీంతో డాల్బీ థియేటర్ మొత్తం చప్పట్లతో మార్మోగిపోయింది. ఆస్కార్ చరిత్రలో ఇలా ఒకే విభాగంలో ఇద్దరు విజేతలు రావడం ఇది ఏడోసారి కావడం విశేషం. అంతేకాకుండా 2012 తర్వాత మళ్లీ ఈ తరహా టై నమోదు కావడం ఇదే మొదటిసారి. అవార్డు ప్రకటించిన తర్వాత కుమాయిల్ నంజియాని సరదాగా స్పందిస్తూ, షార్ట్ ఫిలిం అవార్డు ఇవ్వడానికి ఇప్పుడు రెట్టింపు సమయం పడుతుంది అని చెప్పడంతో అక్కడ నవ్వులు పూశాయి.

ఆస్కార్ చరిత్రలో టై అయిన సందర్భాలు

1932 ఉత్తమ నటుడు (వాలెస్ బీరీ, ఫ్రెడ్రిక్ మార్చ్)
1949 బెస్ట్ డాక్యుమెంటరీ (ఏ ఛాన్స్ టు లివ్, సో మచ్ ఫర్ సో లిటిల్)





1968 ఉత్తమ నటి (కేథరిన్ హెప్బర్న్, బార్బరా స్ట్రీసాండ్)

1986 బెస్ట్ ఫీచర్ డాక్యుమెంటరీ (ఆర్టీ షా: టైమ్ ఈజ్ ఆల్ యూ హావ్ గాట్, డౌన్ అండ్ అవుట్ ఇన్ అమెరికా)





1994 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ఫ్రాంక్ కాఫ్కాస్ ఇట్స్ ఏ వండర్ ఫుల్ లైఫ్, ట్రెవర్)

2012 ఉత్తమ సౌండ్ ఎడిటింగ్ (స్కైఫాల్, జీరో డార్క్ థర్టీ)
2026 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ది సింగర్స్, టు




పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా)
మొత్తానికి ఆస్కార్ 2026 వేడుకల్లో జరిగిన ఈ అరుదైన సంఘటన ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది. ఒకే కేటగిరీలో రెండు సినిమాలు విజేతలుగా నిలవడం సినీ ప్రపంచంలో అరుదైన ఘట్టంగా నిలిచింది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrialp Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787